

మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news








PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

| కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 3 సంచిక : 364 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | గురువారం 22-05-2025 |
|---|---|---|---|---|---|


## ప్రపంచానికి భారత్ అందిస్తున్న...

# వరం యోగా

ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగా అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఫొటోలు, ఈవెంట్ కోసం ఒక రోజు చేసే కార్యక్రమం కాదన్నారు. ప్రతి ఒక్కరిలో ప్రగాఢమైన మార్పు తీసుకొచ్చే కార్యక్రమం యోగా అని తెలిపారు.

### యోగా ఇంటర్నేషనల్ డేగా గుర్తింపు రావడానికి ప్రధాని మోదీ కారణం

### 11వ యోగా ఇంటర్నేషనల్ డేను ఆంధ్రప్రదేశ్‌లో ఘనంగా నిర్వహిస్తాం

- ఫొటోలు, ఈవెంట్ కోసం ఒక రోజు చేసే కార్యక్రమం కాదు
- ప్రతి ఒక్కరిలో ప్రగాఢమైన మార్పు తీసుకొచ్చే కార్యక్రమం యోగా
- నాగరికతకు భారతదేశం పెట్టింది పేరు..యోగా మన వారసత్వం..
- యోగా మెరుగైన జీవనానికి దోహద పడుతుంది
- నేడు ప్రపంచంలో అన్ని దేశాల్లో జరుపుకునే కార్యక్రమం యోగా
- యోగా అనేది కొద్దిమందికో లేక.. కొన్ని ప్రాంతాలకో సంబంధించింది కాదు
- అందరి జీవితాల్లో యోగా అనేది ఒక భాగం కావాలి
- 5 లక్షల మందితో వచ్చే నెల 21 తేదీన యోగా డే నిర్వహిస్తాం
- ఉదయం 7 నుంచి 8 గంటల వరకూ విశాఖపట్నం రామకృష్ణ బీచ్‌లో యోగ డే
- 10 లక్షల మందికి యోగా సర్టిఫికెట్ ఇస్తాం
- యోగా వల్ల తనకు మానసిక ప్రశాంత ఏర్పడింది
- అనేక స్వచ్ఛంద సంస్థలు యోగాను ప్రమోట్ చేస్తున్నాయి
- మీడియా సైతం యోగాను ప్రమోట్ చేసేందుకు కృషి చేయాలి
- 2,500 మందిని మాస్టర్ ట్రైనర్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం
- రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మంది యోగాలో ప్రవేశించేలా అవగాహన
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు





**అమరావతి :** 11వ యోగా ఇంటర్నేషనల్ డేను ఆంధ్రప్రదేశ్‌లో ఘనంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. నాగరికతకు భారతదేశం పెట్టింది పేరన్నారు. యోగా మన వారసత్వమని.. యోగా ఇంటర్నేషనల్ డేగా గుర్తింపు రావడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కారణమన్నారు. యోగా మెరుగైన జీవనానికి దోహద పడుతుందని తెలిపారు. నేడు ప్రపంచంలో అన్ని దేశాల్లో జరుపుకునే కార్యక్రమం యోగా అని చెప్పుకొచ్చారు. యోగా అనేది కొద్దిమందికో లేక..

2లో





### ఏపీలో ఉపాధ్యాయుల బదిలీలకు

## ఉత్తర్వులు జారీ

**ప్రధానోపాధ్యాయులు ఐదేళ్లు, ఉపాధ్యాయులు ఎనిమిదేళ్లు సర్వీసు పూర్తయితే తప్పనిసరిగా బదిలీ**

**సర్వీస్ పాయింట్లు ఏడాదికి 0.5గా పేర్కొంది**

**అమరావతి:** ఉపాధ్యాయుల బదిలీలకు ప్రభుత్వం మంగళవారం అర్ధరాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ప్రధానోపాధ్యాయులు ఐదేళ్లు, ఉపాధ్యాయులు ఎనిమిదేళ్లు సర్వీసు పూర్తయితే తప్పనిసరిగా బదిలీ కావలసి ఉంటుందని పేర్కొంది. కేటగిరి -1కి ఒక పాయింట్, కేటగిరి-2కి రెండు పాయింట్లు, కేటగిరి-3కి మూడు పాయింట్లు, కేటగిరి-4కి ఐదు పాయింట్లు, ఐదు స్టేషన్ పాయింట్లు ఇవ్వనున్నట్లు వెల్లడించింది. సర్వీస్ పాయింట్లు ఏడాదికి 0.5గా పేర్కొంది. మే 31 నాటికి ఖాళీలు, పదవీ విరమణ చేసే స్థానాలు, హేతుబద్ధీకరణ ఖాళీలు, తప్పనిసరిగా బదిలీ అయ్యే స్థానాలు, ఏడాదికి పైగా గైర్హాజరైన టీచర్ల ఖాళీలు, స్టడీ లీవ్ ఖాళీలను చూపించినున్నట్లు ప్రభుత్వం వివరించింది.



## తెలంగాణలో భారీ వర్షాలు

- తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షం పడుతోంది
- వర్షం దంచికొడుతుండటంతో తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయింది
- మరో మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశముంది
- ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం
- తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలి
- కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలి
- లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలి
- వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చూడాలి
- ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలి
- ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని రాష్ట్ర సీఎస్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు



తెలంగాణలో భారీ వర్షాలు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

2

### మావోయిస్టు అగ్రనేత

## నంబాల కేశవరావు మృతి

**ఇంత పెద్ద మావోయిస్టు నేతను హతమార్చడం ఇదే తొలిసారి..**

**చత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌పై అమిత్ షా పోస్ట్!**

ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత, మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న నంబాల కేశవరావు హతమయ్యారు. ఈ విషయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అధికారికంగా ప్రకటించారు. నక్సలిజాన్ని నిర్మూలించే పోరాటంలో భారతదేశం మైలురాయి విజయాన్ని చేరుకుందని ఆయన అన్నారు.

## కార్యకర్తల బాధ్యత నాదే..

### ఇకపై నేరుగా కలుస్తా.. లోకేష్ కీలక నిర్ణయం

- అలవాల గ్రామానికి చెందిన వెన్నా బాలకోటిరెడ్డి నాలుగు దశాబ్దాలుగా పార్టీ పటిష్టత, ప్రజా సంక్షేమ కోసం పనిచేశారు
- హత్యకు ఆరు నెలల ముందు కత్తులతో దాడికి యత్నించగా ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు
- రక్షణ కోసం పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదు
- హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలి
- తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం : మంత్రి నారా లోకేష్

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని మంత్రి నారా లోకేష్ అన్నారు. ఇకపై కార్యకర్తలను నేరుగా కలుసుకోవాలని మంత్రి నిర్ణయం తీసుకున్నారు. వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.



..2వ పేజీలో

**అమరావతి :** కార్యకర్తల బాధ్యత తనది అని, పార్టీ కోసం కష్టపడిన వారి ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటా అని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. వైసీపీ గూండాల చేతిలో హత్యకు గురైన పల్నాడు జిల్లా రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని వారితో భేటీ అయ్యారు మంత్రి. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. అలవాల గ్రామానికి చెందిన వెన్నా బాలకోటిరెడ్డి నాలుగు దశాబ్దాలుగా పార్టీ పటిష్టత, ప్రజా సంక్షేమ కోసం పనిచేశారన్నారు. దీనిని ఓర్వలేని వైసీపీ గూండాలు అప్పటి వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

## ఏపీకి కుంకీ ఏనుగులను అప్పగించిన....

# కర్ణాటక ప్రభుత్వం

### కుంకీ ఏనుగులు ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి, సీఎం సిద్ధరామయ్యకు కృతజ్ఞతలు

- ఎలాంటి సాయం అడిగినా కర్ణాటక ప్రభుత్వం ముందుకొస్తోంది
- ఏపీ, కర్ణాటక మధ్య సహకారం ఇలాగే కొనసాగాలి
- కుంకీ ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశాం
- ఏపీ, కర్ణాటక మధ్య 9 ఒప్పందాలు కుదుర్చుకున్నాం
- పంటపొలాల్ని నాశనం చేస్తున్న అడవి ఏనుగులను నియంత్రించేందుకు రంగంలోకి కుంకీ ఏనుగులు
- కుంకీలు పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన ఏనుగులు
- ఎక్కడైనా ఏనుగుల గుంపు దాడికి దిగినప్పుడు కుంకీలను రంగంలోకి దింపుతారు
- ఏనుగులను తరిమికొట్టడంలో ఇవి కీలక భూమిక పోషిస్తాయి
- సాధారణంగా కుంకీ ఏనుగులుగా మగవాటినే ఎంపిక చేసుకుంటారు
- ఏనుగుల గుంపును అడవిలోకి పంపించేంత వరకు ఇవి విశ్రమించవు
- ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్





**బెంగళూరు:** ఏపీకి ఆరు కుంకీ ఏనుగులను కర్ణాటక ప్రభుత్వం అప్పగించింది. బెంగళూరులోని విధానసౌధలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. కుంకీ ఏనుగుల అప్పగింత, వాటి సంరక్షణకు సంబంధించిన డాక్యుమెంట్లను పవన్‌కు సిద్ధరామయ్య అందజేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ కుంకీ ఏనుగులు ఇచ్చిన

..2వ పేజీలో

# ప్రపంచానికి భారత్ అందిస్తున్న వరం యోగా

**(మొదటిపేజి తరువాయి)** కొన్ని ప్రాంతాలకో సంబంధించింది కాదన్నారు. అందరి జీవితాల్లో యోగా అనేది ఒక భాగం కావాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగా అని చెప్పుకొచ్చారు. ఫోటోలు, ఈవెంట్ కోసం ఒక రోజు చేసే కార్యక్రమం కాదన్నారు. ప్రతి ఒక్కరిలో ప్రగాఢమైన మార్పు తీసుకొచ్చే కార్యక్రమం యోగా అని తెలిపారు. యోగా దినోత్సవాన్ని ప్రధాని మోదీ ఒక దీక్ష , పట్టుదలతో చేస్తున్నారన్నారు. నేటి (బుధవారం) నుంచి నెల రోజుల పాటు యోగాంధ్ర – 2025పేరుతో ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది పాల్గొనేలా కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. 5 లక్షల మందితో వచ్చే నెల 21 తేదీన యోగా డే నిర్వహిస్తామని.. ఉదయం 7 నుంచి 8 గంటల వరకూ విశాఖపట్నం రామకృష్ణ బీచ్‌లో యోగ డే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 10 లక్షల మందికి యోగా సర్టిఫికెట్ ఇస్తామన్నారు. యోగా వల్ల తనకు మానసిక ప్రశాంత ఏర్పడిందని ముఖ్యమంత్రి అన్నారు. అనేక స్వచ్ఛంద సంస్థలు యోగాను ప్రమోట్ చేస్తున్నాయని తెలిపారు. 27 జిల్లాల్లో నెల రోజులపాటు యోగాంధ్ర పేరుతో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మీడియా సైతం యోగాను ప్రమోట్ చేసేందుకు కృషి చేయాలని




కోరారు. 2,500 మందిని మాస్టర్ ట్రైనర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కాగా.. విజయవాడ హరిత బెరంపార్కులో యోగాంధ్ర జనజాగృతి కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. మే 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజులపాటు యోగాంధ్ర ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మంది యోగాలో ప్రవేశించేలా అవగాహన, శిక్షణ ఇవ్వనున్నారు. నిపుణులు రూపొందించిన యోగా కామన్ ప్రోటోకాల్ ప్రకారం శిక్షణ, అభ్యాసం చేస్తారు. యోగాలో శిక్షణ పొందిన కనీసం 20 లక్షల మందికి సర్టిఫికెట్ల జారీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జూన్ 21న విశాఖ ఆర్కే బీచ్‌లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో, వార్డు స్థాయిలో ప్రజలకు యోగా ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తామని.. ప్రతిఒక్కరూ తమ జీవన మార్గంలో యోగా అభ్యసనాన్ని భాగం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమం) ఎంటీ కృష్ణబాబు తెలిపారు. యోగాంధ్ర మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, యోగా ఔత్సాహికులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### ఏపీకి కుంకీ ఏనుగులను అప్పగించిన

## కర్ణాటక ప్రభుత్వం

**(మొదటిపేజి తరువాయి)** కర్ణాటక ప్రభుత్వానికి, సీఎం సిద్ధరామయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి సాయం అడిగినా కర్ణాటక ప్రభుత్వం ముందుకొస్తోందన్నారు. ఏపీ,



కర్ణాటక మధ్య సహకారం ఇలాగే కొనసాగాలని పవన్ ఆకాంక్షించారు. కుంకీ ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఏపీ, కర్ణాటక మధ్య 9 ఒప్పందాలు కుదుర్చుకున్నామన్నారు. పంటపొలాల్ని నాశనం చేస్తున్న అడవి ఏనుగులను నియంత్రించేందుకు కుంకీ ఏనుగులను రంగంలోకి దించుతారు. కుంకీలు పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన ఏనుగులు. ఎక్కడైనా ఏనుగుల గుంపు దాడికి దిగినప్పుడు కుంకీలను రంగంలోకి దింపుతారు. ఏనుగులను తరిమికొట్టడంలో ఇవి కీలక భూమిక పోషిస్తాయి. కొన్నిసార్లు గాయపడిన లేదా చిక్కుకున్న అడవి ఏనుగును రక్షించడానికీ వీటిని ఉపయోగిస్తారు. సాధారణంగా కుంకీ ఏనుగులుగా మగవాటినే ఎంపిక చేసుకుంటారు. ఎందుకంటే ఇవి మాత్రమే ఒంటరిగా సంచరిస్తుంటాయి. వీటిని బంధించి కొన్ని నెలల పాటు శిక్షణ ఇస్తారు. తర్వాత ఆపరేషన్ల కోసం వాడుతుంటారు. ఏనుగుల గుంపును అడవిలోకి తిరిగి పంపించేంత వరకు ఇవి విశ్రమించవు. కొన్నిసార్లు పంట పొలాలపైకి వచ్చిన ఏనుగులతో ఇవి తలపడాల్సి ఉంటుంది కూడా. అందుకే పోరాడడంలోనూ వీటికి ప్రత్యేక శిక్షణ ఇస్తారు.

## కార్యకర్తల బాధ్యత నాదే..

**(మొదటిపేజి తరువాయి)** శ్రీనివాసరెడ్డి అండతో ఇంట్లో నిద్రిస్తున్న వెన్నా బాలకోటిరెడ్డిని తుపాకీతో కాల్చి చంపారని మండిపడ్డారు. హత్యకు ఆరు నెలల ముందు కత్తులతో దాడికి యత్నించగా ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని.. రక్షణ కోసం పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదన్నారు. హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలని మంత్రి అన్నారు. కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని ఈ సందర్భంగా మంత్రి భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమన్నారు. ఇకపై కార్యకర్తలను నేరుగా కలుసుకోవాలని మంత్రి లోకేష్ నిర్ణయం తీసుకున్నారు. కాగా.. వెన్నా బాలకోటిరెడ్డి సతీమణి వెన్నా నాగేంద్రమ్మ, బాలకోటిరెడ్డి సోదరుని కుమారులు వెన్నా నరసింహారెడ్డి, వెన్నా రామకృష్ణారెడ్డిలను మంత్రి కలుసుకున్నారు. ఈ సందర్భంగా హత్య పూర్వాపరాలు, వెన్నా నాగేంద్రమ్మ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. హత్య కేసు నిందితులు స్వేచ్ఛగా సంచరిస్తున్నారని, కేసును పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఆర్థికంగా చాలా నష్టపోయామని, ఉపాధి హామీ, గృహనిర్మాణం బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో పాటు తాము నివసిస్తున్న ఇల్లు తాకట్టులో ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు.

## భారతదేశ ఆయుధాలపై ప్రపంచ దేశాల ఆసక్తి..

**గణనీయంగా పెరిగిన ఎగుమతులు**

భారతదేశంలో తయారీ రంగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్, ఇండియా పరస్పర సైనిక చర్యతో ఇండియా పవర్ ఏంటో? ప్రపంచ దేశాలకు తెలిసింది. దీంతో చాలా దేశాలు భారతదేశంలో తయారయ్యే రక్షణ రంగ ఉత్పత్తుల కొనుగోలుకు ముందుకు వస్తున్నాయి. ఆపరేషన్ సింధూర్ ఎఫెక్ట్ వల్లే కాకుండా ముందు నుంచే అంటే ఓ పదేళ్ల నుంచే రక్షణ రంగ ఉత్పత్తులు భారీగా పెరుగుతున్నాయి.

భారతదేశంలో గత 11 సంవత్సరాల్లో దాదాపు 100 దేశాలకు భారతదేశం చేసిన రక్షణ ఎగుమతులు 34 రెట్లు పెరిగాయి, 2014 ఆర్థిక సంవత్సరంలో రూ.686 కోట్ల నుంచి



2025 ఆర్థిక సంవత్సరంలో రూ.23,622 కోట్లకు చేరుకున్నాయి. ముఖ్యంగా పారిశ్రామిక లైసెన్సింగ్ విధానాన్ని సరళీకృతం చేయడం, లైసెన్స్ పాలన నుంచి భాగాలను తొలగించడం, పరికరాల ఎగుమతులకు నియమాలను సడలించడం వంటి అనేక విధాన చర్యలు భారతదేశం రక్షణ పరికరాల నికర దిగుమతిదారు నుంచి ఎగుమతిదారుగా మారడానికి దోహదపడ్డాయని నిపుణులు పేర్కొంటున్నారు. దేశ రక్షణ పరికరాలు తాజా సాంకేతిక పరిజ్ఞానంతో బాగా అనుసంధానించి ఉండడం వల్ల భారతదేశ రక్షణ ఎగుమతులు ప్రస్తుతం ఉన్న దానికంటే చాలా ఎక్కువ వేగంతో పెరుగుతాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ రక్షణ ఎగుమతులు రికార్డు స్థాయిలో రూ.23,622 కోట్లకు పెరిగాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.21,083 కోట్ల నుంచి 12 శాతం పెరిగి ఈ స్థాయికు చేరాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత 2026 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ రక్షణ రంగ ఎగుమతులు రూ.30,000 కోట్లు దాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2029 నాటికి రక్షణ ఎగుమతులను రూ.50,000 కోట్లకు పెంచాలని రక్షణ మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. గతంలో భారతదేశం రక్షణ రంగ ఉత్పత్తుల కోసం ఎక్కువగా దిగుమతులపై ఆధారపడేది. అయితే గత పదేళ్లల్లో ప్రభుత్వ చర్యలతో ఎగుమతులు చేసే స్థాయికు ఎదిగింది. గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 80 దేశాలకు భారతదేశ తయారీ రక్షణ రంగ ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయని రక్షణ మంత్రిత్వ శాఖ ఏప్రిల్ 1న ఒక ప్రకటనలో తెలిపింది. భారతదేశంలో బ్రహ్మోస్‌తో పాటు ఇతర బాలిస్టిక్ క్షిపణులైన కే4, కే15, ఆర్టిలరీ గన్స్, టెక్ ఎనేబుల్డ్ రైఫిల్స్ ఇతర దేశాలను ఆకర్షిస్తున్నాయని నిపునులు చెబుతున్నారు .రక్షణ మంత్రిత్వ శాఖ ఏప్రిల్ నెలలో విడుదల చేసిన ప్రకటనలో రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు 2025 ఆర్థిక సంవత్సరంలో తమ ఎగుమతుల్లో 42.9 శఆతం గణనీయమైన పెరుగుదలను చూపించాయని పేర్కొంది. 2025 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఎగుమతుల్లో ప్రైవేట్ రంగంతో పాటు డీపీఎస్‌యూలు వరుసగా రూ.15,233 కోట్లు, రూ.8,389 కోట్లు వాటాను సాధించాయి. అయితే 2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గణాంకాలు వరుసగా రూ.15,209 కోట్లు, రూ.5,874 కోట్లుగా ఉన్నాయి. ముఖ్యంగా రక్షణ ఎగుమతులు 21 రెట్లు పెరిగాయి. 2004–14 దశాబ్దంలో రూ.4,312 కోట్ల నుండి 2014–24 దశాబ్దంలో రూ.88,319 కోట్లకు పెరిగాయి.

### మావోయిస్టు అగ్రనేత...


## నంబాల కేశవరావు మృతి

ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు(70) అలియాస్ బసవరాజు మృతి చెందారు.




**బీజాపూర్, చర్ల:** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ.1.5కోట్లు రివార్డు ఉందని తెలిపారు.

**నక్సలిజం నిర్మూలనలో ఇదో మైలురాయి: అమిత్ షా**



“నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. భద్రతా దళాలకు అభినందనలు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది” అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు.

**గణపతి తర్వాత పార్టీ పగ్గాలు..** ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావును బసవరాజు, క్రిష్ణ, వినయ్, గంగన్న, బసవర రాజు, ప్రకాష్, బీఆర్, ఉమేష్, రాజు, విజయ్, కేశవ్, దారపు నరసింహారెడ్డి, నరసింహ అని మారు పేర్లతో కూడా పిలిచేవారు. 2018 నవంబర్‌లో ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాత అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. కేశవరావుది శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామం. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు.

**ఎంటెక్ టు నక్సలిజం...** కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. తాతగారి ఊరు అయిన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య, టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన ఆయన.. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా వరంగల్‌లో బీటెక్ రావడంతో అక్కడికి వెళ్లి జాయిన్ అయ్యారు. వరంగల్‌లోని రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ఆర్‌ఈసీ) బీటెక్ చదువుతుండగానే రాడికల్ విద్యార్థి సంఘం వైపు అడుగులు వేశారు. 1984లో ఎంటెక్ చదువుతున్నప్పుడు సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్ గ్రూపు సిద్ధాంతాలు, భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. ఎంటెక్ చదువుకు మధ్యలోనే స్వస్తి చెప్పి ఉద్యమంలో చేరారు. అప్పటి నుంచి 43 ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. నక్సల్‌బరి ఉద్యమంలో చేరాక స్వగ్రామానికి ఎప్పుడూ రాలేదని గ్రామస్థులు చెబుతున్నారు.

**అలిపిరి దాడిలో ప్రధాన సూత్రధారి కేశవరావు..** మిలటరీ దాడుల వ్యూహకర్తగా నంబాల కేశవరావుకు పేరుంది. మిలిటరీ ఆపరేషన్లలో సిద్ధహస్తులు. మిలటరీ వ్యూహాల రూపకల్పన, అమలు, ఆయుధాల వ్యాపారులతో సత్సంబంధాలు నెరపడం ఆయన ప్రత్యేకతలు. దశాబ్దకాలం పాటు కేంద్ర మిలటరీ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. గణపతి తర్వాత పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. గణపతితో పోల్చితే పార్టీ సిద్ధాంతాల అమల్లో మరింత కఠినంగా వ్యవహరించేవారు. దూకుడు స్వభావం కలిగిన కేశవరావు.. ప్రతిఘటన ద్వారానే లక్ష్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మే స్వభావమని ఓ పోలీసు అధికారి తెలిపారు. అలిపిరిలో చంద్రబాబుపై జరిగిన క్లైమోర్ మైన్స్ దాడిలో ప్రధాన సూత్రధారి నంబల కేశవరావు. ముఖ్యంగా 2010 ఏప్రిల్లో ఛత్తీస్‌గఢ్‌లోని చింతల్నార్ ఘటనలో వ్యూహం ఆయనదే. గస్తీకి వెళ్లి తిరిగివస్తున్న సీఆర్పీఎఫ్ జవాన్లు రెండు కొండల మధ్యకు వచ్చాక మావోలు అకస్మాత్తుగా విరుచుకుపడ్డారు. జవాన్లు పారిపోయే అవకాశం కూడా దక్కలేదు. ఈ ఘటనలో 74 మంది జవాన్లు చనిపోయారు. 2013లో సల్వాజుడుం వ్యవస్థాపకుడు మహేంద్రకర్మపై దాడి వ్యూహం కూడా కేశవరావుదే. ఈ ఘటనలో మహేంద్రకర్మతోపాటు మరో 27 మంది మరణించారు.

## విశాఖలో సెమీ రింగ్‌రోడ్డు నిర్మిస్తాం

**: మంత్రి నారాయణ**

**విశాఖపట్నం:** భోగాపురం ఎయిర్‌పోర్టు వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి అవుతుందని మంత్రి నారాయణ తెలిపారు. ఈ ఎయిర్‌పోర్టును అనుసంధానం చేస్తూ 22 రోడ్లు ప్రతిపాదించామని, వాటిలో 15 రోడ్లు పూర్తి అవుతున్నాయని తెలిపారు. 115 రోజుల్లో మిగిలిన ఆరు రోడ్లకు సంబంధించి ప్రణాళిక సిద్ధం చేసి, జాతీయ రహదారి సంస్థతో సమన్వయం చేసుకొని పూర్తి చేస్తామని చెప్పారు. రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులపై మంత్రి మీడియాతో మాట్లాడారు. “టిడ్కో ఇళ్లు పూర్తి చేయాలంటే రూ.7వేల కోట్లు కావాలి. వైకాపా హయాంలో అప్పులు చేసి వాటిని పక్కదారి పట్టించారు. 2014–2019 మధ్య 7లక్షల టిడ్కో ఇళ్లు ప్రతిపాదించాం. అవి వైకాపా హయాంలో ఆగిపోయాయి. కేవలం 2లక్షల ఇళ్లు కూడా పూర్తిచేయలేకపోయారు. ఎంత ఖర్చయినా మహిళలకు టిడ్కో ఇళ్లు ఇవ్వాలని సీఎం చంద్రబాబు సంకల్పించారు. ఈ దసరాకి టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందిస్తాం. ప్రతి ఇంటికి నీరిచ్చేలా 2021లో అమృత్ పథకం కోసం కేంద్రం నిధులిస్తే వైకాపా ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదు. ఆ నిధులు వెనక్కి వెళ్లిపోయాయి. సీఎం చంద్రబాబు కేంద్రంతో మాట్లాడి మళ్లీ నిధులు వచ్చేలా చేశారు. రూ. 834 కోట్ల పనులు అమృత్ పథకం కోసం నిర్దేశించాం. కొద్ది నెలల్లో అమృత్ పథకం ద్వారా సర్ఫేస్ వాటర్ వస్తాయి. విశాఖ మెట్రోకి సంబంధించి అక్టోబర్ నెలలో పనులు మొదలుపెడతాం. డబుల్ డెక్కర్ మెట్రో కింద డీపీఆర్ ఇచ్చాం. కోటి మంది ప్రజలు ఉన్న హైదరాబాద్‌కు రింగురోడ్డు ఉంది. అదే తరహాలో విశాఖలో సెమీ రింగ్‌రోడ్డు నిర్మిస్తాం”అని మంత్రి నారాయణ తెలిపారు.



# తెలంగాణలో భారీ వర్షాలు..

**తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షం పడుతోంది...వర్షం దంచికొడుతుండటంతో తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయింది**

**మరో మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశముంది....ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం**

**తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలి... కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలి**

**లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలి.,..వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చూడాలి**

**ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలి...ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని రాష్ట్ర సీఎస్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు**

**తెలంగాణలో భారీ వర్షాలు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.**

**హైదరాబాద్:** తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షం పడుతోంది. వర్షం దంచికొడుతుండటంతో తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయింది. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నందున అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు ముఖ్యమంత్రి. ఇవాళ(బుధవారం) హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి సీఎం తెలుసుకున్నారు. మరో మూడు



రోజుల పాటు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు ముఖ్యమంత్రి. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. హైదరాబాద్ సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. జీహెచ్‌ఎంసీ, పోలీస్?, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్ విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని రాష్ట్ర సీఎస్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డికి...
# ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు శుభాకాంక్షలు

**తిరుపతి మే 21 (పల్లె సాక్షి ప్రతినిధి):** తుడా చైర్మన్ గా నియమితులైన డాలర్ దివాకర్ రెడ్డికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రగిరి నియోజకవర్గం, పెరుమాళ్ళ పల్లెకు చెందిన డాలర్ దివాకర్ రెడ్డిని తుడా చైర్మన్ గా నియమిస్తూ... ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.. ఈ నేపథ్యంలో బుధవారం తుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన డాలర్ దివాకర్ రెడ్డిని..,, ఆయన సొంతూరు పెరుమాళ్ళ పల్లెల్లోని డాలర్ నివాసంలో పుష్పగుచ్ఛాలందించి.., అభినందనలు, శుభాకాంక్షలు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు



## జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు
# సమన్వయంతో చర్యలు చేపట్టండి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి మే 21: (పల్లె సాక్షి ప్రతినిధి) :** జిల్లా రహదారి భద్రత సమావేశం ఈరోజు రహదారి ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో పక్కా ప్రణాళికతో కృషి చేయాలని, టూవీలర్ వాహనాల చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ మరియు ఎస్పీ హర్షవర్ధన్ రాజు సంయుక్తంగా పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్టానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జరిగిన జాతీయ రహదారుల పై నిత్యం జరిగే ప్రమాదాలపై జిల్లా రహదారి భద్రత కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ మరియు ఎస్పీ హర్షవర్ధన్ రాజు సంయుక్తంగా సమీక్ష సమేవేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాయుడుపేట పూతలపట్టు జాతీయ రహదారిపై ఇప్పటివరకు జరిగిన రహదారి ప్రమాదాలపై ఆడిట్ నిర్వహించాలని జాతీయ రహదారుల అధికారులను ఆదేశించారు. జిల్లాలో పోలీస్ మరియు రవాణా శాఖ వారు సంయుక్తంగా నిర్వహించి గుర్తించిన 100 ప్రమాద బ్లాక్ స్పాట్స్ పై నివేదికను జాతీయ రహదారి అధికారులను కోరారు . తిరుమల ఘాట్ రోడ్లపై ఫిట్నెస్ లేని వాహనాలను ఎటువంటి పరిస్థితుల్లో అనుమతించరాదని రవాణా శాఖ మరియు పోలీస్ శాఖ వారిని ఆదేశించారు.అలాగే పూర్తిస్థాయిలో ఘాట్ రోడ్డును నాన్ స్టాప్ జోన్ గా పరిగణించాలని దానికి సంబంధిత చర్యలను తీసుకోవాలని టిటిడి విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులపై ప్రమాదాలు జరిగినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 1033 విధిగా అందరు ప్రయాణికులు వినియోగించేలా ఆ టోల్ ఫ్రీ నెంబర్ గురించి అవగాహన ఉండేలా అందరి అధికారులతో కలసి చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో హిట్ అండ్ రన్ ప్రమాదాలపై ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించి తద్వారా బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఇస్తున్న ఇన్సూరెన్స్ సత్వరమే అందించాలని కలెక్టర్ గారు తెలియజేశారు. అన్ని శాఖలు విడివిడిగా కాకుండా సమన్వయంతో కలిసి పనిచేయాలని తెలియజేశారు. రవాణా శాఖ వారు క్రమం తప్పకుండా చేసే ఎన్ఫోర్స్మెంట్ కాకుండా రహదారి భద్రత సంబంధిత ఎన్ఫోర్స్మెంట్ చేయాలని కలెక్టర్ గారు రవాణా శాఖ అధికారిని ఆదేశించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా వాహనం నడపడాన్ని తీవ్రంగా పరిగణించి వాటిపై వాహన తనిఖీ రసీదులు నమోదు చేయాలని పోలీస్ మరియు రవాణా శాఖ వారికి తెలియజేశారు. దారికి విరుద్దంగా ( రాంగ్ డైరక్షన్ లో ) వాహనాలను నడిపే వారిపై 2000 కేసులు రాసిన పోలీస్ అధికారులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గించాలని ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు జాతీయ రహదారుల పై ప్రయాణం చేసేటప్పుడు అవగాహన లేకుండా డ్రైవింగ్ చేయడం వలన ప్రాణాలు కోల్పోటం జరుగుతుంది తెలిపారు. మండల స్థాయి పోలీస్ అధికారులను ఉద్దేశించి నిత్యం గ్రామస్థాయి నుండి జాతీయ రహదారుల పైకి వెళ్లే ద్విచక్ర వాహనదారులందరికీ రహదారి భద్రత అవగాహన సదస్సు నిర్వహించాలని తద్వారా వారు ప్రమాదాల బారిన పడకుండా ఉండగలరని తెలిపారు. అలాగే పాఠశాల మరియు కళాశాల బస్సులను క్రమం తప్పకుండా తనిఖీ వాహన డ్రైవర్లకు పలు శిక్షణ సదస్సులు నిర్వహించాలని జిల్లా రవాణా శాఖ అధికారిని ఆదేశించారు. రవాణా శాఖ వారిని తక్షణమే బ్రిత్ అనలేజర్ మరియు స్పీడ్ లేజర్ గన్స్ సమకూర్చుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి మురళి మోహన్, ఎస్. ఈ, ఆర్ అండ్ బి మధుసూదన్ రెడ్డి, నెల్లూరు , తిరుపతి మరియు చెన్నై ఎన్.హెచ్.ఏ.ఐ పిడి లు ఎం కే చౌదరి, వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, డిఎంహెచ్వో బాలకృష్ణ నాయక్, తుడా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్ర, ఆర్ అండ్ బి అధికారులు నేషనల్ హైవే సిబ్బంది టీటీడీ విజిలెన్స్ అధికారులు వే ఫౌండేషన్ సిబ్బంది మరియు జిల్లా అదికారులు తదితరులు పాల్గొన్నారు



## గంగమ్మలకు సారె సమర్పించిన
# చెవిరెడ్డి లక్ష్మీ

**తిరుపతి మే 21 ( పల్లె సాక్షి ప్రతినిధి):** రామచంద్రాపురం మండలం నెన్నూరు, రాయలచెరువుపేట గ్రామాల్లో బుధవారం జరిగిన గంగమ్మ జాతర్లకు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ సారెను సమర్పించారు. ప్రతి ఏటా గ్రామాల్లో జరిగే గంగమ్మ జాతర్లకు తుమ్మలగుంట శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పసుపు, కుంకుమ, గాజులు, వస్త్రాలతో కూడిన సారెను అందించడం ఆనవాయితీ. ఈ మేరకు నెన్నూరు, రాయలచెరువు గ్రామస్తుల ఆహ్వానం మేరకు సారెను తీసుకువెళ్లారు. గ్రామ శివార్లకు చేరుకున్న చెవిరెడ్డి లక్ష్మీకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామపెద్దలు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం నడివీధిలో కొలువు దీర్చిన గంగమ్మలను దర్శనం చేసుకున్న చెవిరెడ్డి లక్ష్మీ హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులతో మమేకమైన చెవిరెడ్డి లక్ష్మీ ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలుకరిస్తూ జాతరలో పాలుపంచుకున్నారు.



# నేడే చిత్తూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో జిల్లా మహానాడు

**కడప వేదికగా జరుగనున్న మహానాడు విజయవంతం పై చర్చించిన , జిల్లా అధ్యక్షుడు.., చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..,ప్రధాన కార్యదర్శి, టీడీపీ శ్రేణులు**


**జిల్లా మహానాడును జయప్రదం చేయాలని తెలుగు తమ్ముళ్లుకు పిలుపునిచ్చిన పార్లమెంటు అధ్యక్షుడు..,చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళు ప్రసాదరావు**

**చిత్తూరు మే 21(పల్లె సాక్షి ప్రతినిధి) :** ఈ నెల 22న చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి పార్లమెంట్ జిల్లా స్థాయి మహానాడు సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి.., బుధవారం చిత్తూరు జిల్లా టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు సి.ఆర్ రాజన్, టీడీపీ పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లో లీడర్, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు..,,చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత.., జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టి బాబు నాయుడు, పార్టీ కార్యాలయం కార్యదర్శి మోహన్ రాజ్.., పార్టీ సీనియర్ నేతలు చంద్ర ప్రకాష్ తదితరులు సమావేశమై.., మహానాడు నిర్వహణ పై చర్చించారు. అదే సమయంలో కడప వేదికగా జరుగనున్న మహానాడు మహాసభలను విజయవంతం చేసే అంశాల పై సుదీర్ఘంగా సమీక్షించారు. చిత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగే మహానాడులో తీసుకున్న నిర్ణయాలు.., తీర్మానాలను తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి నివేదించే విషయాన్ని కూడా ఈ సందర్భంగా చర్చించుకున్నారు. పార్టీ శ్రేణులంతా ఐక్యమత్యంగా పనిచేసి చిత్తూరు టిడిపి కార్యాలయంలో తలపెట్టిన పార్లమెంటు స్థాయి మహానాడు సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇదే స్ఫూర్తితో కడపలో జరిగే మహానాడును కూడా విజయవంతం చేయడంలో చిత్తూరు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కీలక భూమిక పోషించాలని నిర్ణయించారు.



## రాష్ట్ర హస్త కళల చైర్మన్‌కు...
# శుభాకాంక్షలు తెలిపిన – జనసేన నేతలు..

**తిరుపతి మే 21 ( పల్లె సాక్షి ప్రతినిధి):** ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కు కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ హస్తకళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పదవి వరించిన శుభ సందర్భంగా.. తిరుపతి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యక్రమాల కమిటీ సభ్యులు సుమన్ బాబు బుధవారం టెంపుల్ టౌన్ వారి నివాసంలో జనసేన నేతలు 27 వార్డ్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఆది, సుధాకర్, సుమంత్, పవన్ కుమార్, శివ లతో కలిసి పళ్ళ బోకే ను అందించి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు అయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ యొక్క ఆశయ సాధనకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యత లభిస్తుందని దిశ నిర్దేశించారు.



# నెన్నూరులో వైభవంగా గంగమ్మ జాతర

**చంద్రగిరి మే 21 (పల్లె సాక్షి ప్రతినిధి):** చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలం నెన్నూరు గ్రామంలో వైభవంగా గంగమ్మ జాతరను గ్రామ ప్రజలు బుధవారం వేడుకగా నిర్వహించారు. జాతర సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి పట్టు వస్త్రాలతో ఊరేగింపుగా గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. ముందుగా నెన్నూరు గ్రామంకు విచ్చేసిన పులివర్తి సుధా రెడ్డికి ఘనంగా స్వాగతం పలికిన కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు. అనంతరం నెన్నూరు గంగమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.గంగమ్మ జాతరకు తరలివచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించిన పులివర్తి సుధా రెడ్డి. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## హామీల అమలు గాలికి వదిలేసిన
# కూటమి సర్కార్

**తిరుపతి మే 21 (పల్లె సాక్షి ప్రతినిధి)** తెలుగుదేశం కార్యకర్తలకేనా ప్రభుత్వ ఉద్యోగాలు? తెలుగుదేశం పార్టీ కార్యకర్త తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కోసం కేబినెట్ తీర్మానం చేయడం దారుణం. మీ హామీలు నమ్మి 2014 లో ఓటేసిన వారికి ఇంటింటికి ఓ ఉద్యోగం అని మోసం చేసారు. ఇప్పుడు కూడా నిరుద్యోగ భృతి అన్నారు... ఎవరికి ఇచ్చారు.? నిన్న నే ఆపరేషన్ సింధూర్ లో చనిపోయిన వీర జవాన్ మురళీ నాయక్ తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తాం అన్నారు.. అది ఎప్పుడు ఇస్తారు.. అని ప్రశ్నిచ్చిన చంద్రగిరి నియోజకవర్గం వైయస్ఆర్ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న యర్రావారిపాలెం మండలం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు వీర నాగేంద్ర,నాగార్జున,శేషాద్రి,యశ్వంత్,జగదీష్,రుకేష్ తదితరులు పాల్గొన్నారు



## సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వ్యవసాయం
# రైతులకు అధిక లాభదాయకం

**పెనుమురు, మే 21 (పల్లె సాక్షి ప్రతినిధి):-** మండలంలోని కలిగిరి రైతుసేవాకేంద్రం పరిధిలో గల రైతులకు బుధవారం స్కిల్ అప్ చిత్తూరు కార్యక్రమంలో భాగంగా డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణలో జిల్లా వనరుల ఇంచార్జి లక్ష్మీప్రసన్న రైతులకు పంటలపై వాతావరణ పరిస్థితులు, పంటల మార్కెట్ ధరలు, డిజిటల్ చెల్లింపులపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.అందులో భాగంగా రైతులు తాము పండించిన పంటలకు వివిధ మార్కెట్లలో గల ధరలను మొబైల్ లోని అగ్రి సెంట్రల్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని,దీని ద్వారా దళారీ వ్యవస్థ మీద ఆధారపడకుండా రైతు లాభాలను పొందవచ్చని ఆమె తెలియజేశారు.అలాగే పంటలకు తెగుళ్ళు సోకిఉంటే ప్లాంటిక్స్ యాప్ ద్వారా ఫోటో అప్లోడ్ చేయడంతో వాటికీ పిచికారీ మందులను తెలుయనుకోవచ్చని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రైనింగ్ కోఆర్డినేటర్ సంధ్య,రైతుసేవాకేంద్రం ఇంచార్జి వినయ్,గ్రామ రైతులు పాల్గొన్నారు.



# దళిత మంత్రి ఇలా కాలో రాజ్యాంగ నిర్మాతకు అవమానం

**అంబేద్కర్ జయంతి ఊరేగింపును కె బిట్రగుంట లో అడ్డుకున్న అగ్రకుల కుల దురహంకారం...దళిత నేత నీలం డిమాండ్**

**ఒంగోలు పల్లె సాక్షి న్యూస్ 22 మే 2025** సాక్షాత్తు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న కొండేపి నియోజకవర్గ జరుగుమల్లి మండలం కె బిట్రగుంట గ్రామంలో అంబేద్కర్ జయంతి నాడు దళితులు అంబేద్కర్ చిత్రపటంతో ఊరేగింపును నిర్వహిస్తుండగా అడ్డుకొని అంబేద్కర్ను అవమానించిన ఆ గ్రామ అగ్రకుల దుండగులను అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. బుధవారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నేల నాగేంద్రరావు మాట్లాడుతూ అక్టోబర్ 12వ తేదీ జరుగుమల్లి మండలం కే బిట్రగుంట గ్రామంలో బుద్ధుని జయంతి సందర్భంగా బుద్ధుని చిత్రపటం ఊరేగింపుగా తీసుకెళుతున్న దళితులపై కూడా ఆ గ్రామ అగ్రకులస్తులైన కమ్మ, రెడ్డి కులస్తులు కొందరు అడ్డుకున్నారన్నారు. దళితులు ప్రత్యామ్నాయ సంస్కృతిలో భాగంగా బుద్ధుని జయంతిని జరపటం బుద్ధుని చిత్రపటంతో ఊరేగింపును చేయటం ఆ గ్రామ అగ్ర కులస్తులకు కంటగింపు అయిందన్నారు. ఈ క్రమంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి రోజు బిట్రగుంట దళితులు అంబేద్కర్ చిత్రపటంతో ఊరేగింపుగా వెళుతుండగా ఆ గ్రామానికి చెందిన అగ్రకుల దుండగులు అంబేద్కర్ చిత్రపటం ఊరేగింపును కూడా మరల అడ్డుకున్నారన్నారు. అంబేద్కర్ ఊరేగింపును మీ పల్లెలోనే జరుపుకోండి ఊర్లోకి రానివ్వం అంటూ అడ్డ తగిలారన్నారు. అధికార తెలుగుదేశం అండతో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటం ఊరేగింపును రహదారిపై అడ్డుకున్న ఘటనపై సింగరాయకొండ సిఐ అజరత్తయ్య పోలీస్ సిబ్బందితో వెళ్లి విచారించారన్నారు. అంబేద్కర్ ఊరేగింపును అడ్డుకోవడం మంచిది కాదని రోజులు మారాయని కొత్త వచ్చాయని అగ్రకుల ఫ్యూడలిస్టుల్ని హెచ్చరించారు. కానీ అధికార తెలుగుదేశం ధీ మాతో అగ్రకుల ఫ్యూడలిస్టులు మా వినాయక చవితి విగ్రహాన్ని పల్లెలోకి మేము తీసుకువెళ్లడం లేదు కాబట్టి దళితులు కూడా అంబేద్కర్ ఊరేగింపును ఊర్లోకి తీసుకురాకూడదు అంటూ సింగరాయకొండ సిఐ తో వాగ్వాదానికి దిగారు. భారతదేశ విజ్ఞానజ్యోతి ప్రపంచ దేశాల్లో విగ్రహాలు ప్రతిష్టిస్తున్న కాలంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ను ఊర్లోకి రానివ్వమని అనాగరిక అగ్రకుల అహంభావం పై కూటమి ప్రభుత్వం స్పందించలేదు. పోలీస్ కేసులు నమోదు చేయలేదు. ఈ ఘటన మొత్తం సోషల్ మీడియాలో వైరల్ అయినా కూడా కూటమి ప్రభుత్వం స్పందించలేదు. సోషల్ మీడియాలో తమ కుటుంబ సభ్యులను అవమానించారని ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసి జైల్లో పెడుతున్న కూటమి ప్రభుత్వం అంబేద్కర్ కు జరిగిన అపచారంపై, అవమానంపై కేసులు నమోదు చేయకపోవడం కూటమి ప్రభుత్వ కొల వివక్షకు నిదర్శనం అన్నారు. సామాజిక న్యాయం అంబేద్కర్, పూలే, చేగువేరా, మార్గదర్శకం అన్న సనాతన స్టార్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కె బిట్రగుంట లో అంబేద్కర్ కు జరిగిన అవమానంపై స్పందించాలన్నారు. అక్టోబర్ 12వ తేదీ బుద్ధుని చిత్రపటం ఊరేగింపును మరియు ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి ఊరేగింపు చిత్రపట ఊరేగింపును అడ్డుకున్న ఘటనపై ఏప్రిల్ 29వ తేదీ మద్దిరాల జగదీష్ మరియు కొంతమంది పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేశారన్నారు. కానీ నెల రోజులు కావస్తున్న ఈరోజుకు కూడా జరుగుమల్లి పోలీస్ స్టేషన్లో బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలను అడ్డుకున్న బత్తుల శేషారెడ్డి, మామిడిపల్లి శ్రీను తదితర అగ్రకుల నిందితులపై కేసు నమోదు చేయలేదన్నారు. దళితులు న్యాయం కోసం ధర్నాలు రాష్ట్ర రోకోలు చేస్తే ఎవరి ఫిర్యాదు లేకుండానే సొంతగా కేసులు కట్టే పోలీస్ అధికారులు దళితులు ఫిర్యాదు చేసిన కేసు ఎందుకు కట్టలేదో చెప్పాలన్నారు. ఇప్పటికైనా ఎస్సీ ఎస్టీ కేసు కట్టి కే బిట్రగుంట అగ్రకుల దుహంకారులను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి స్వామి బిట్రగుంట గ్రామాన్ని సందర్శించి బాధిత దళితులకు అండగా నిలబడి అంబేద్కర్ పట్ల అంబేద్కర్ కు జరిగిన అవమానాన్ని సరిదిద్దాలని నేలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య , కాకుమాను రవి, తానికొండ ఆనంద్ తదితరులు ఉన్నారు.



పల్లె సాక్షి
గురువారం 22 మే, 2025

## అధిక వడ్డీ వ్యాపారులపై....
# కఠిన చర్యలు తీసుకోండి

**అప్పు తీర్చినా కూడా వేధింపులు...డీఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధితులు**

**మదనపల్లె, ( పల్లె సాక్షి ప్రతినిధి)** అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు బాధితులు మదనపల్లి డి యస్ పి కి విన్నవించారు. మదనపల్లె పట్టణానికి చెందిన సుజాత, పద్మప్రియ రెడ్డి, గౌరీ, నలిని, లావణ్య, నాగవేణి, నాగరత్న, సునీల్ లు కుటుంబ అవసరాల కోసం అప్పులు చేశారు. వడ్డీ వ్యాపారులు తమ వద్ద నుంచి అధిక వడ్డీ వసూలు చేసిన తాము చెల్లించామని, అయినా వారు తమపై దుర్భాషలాడుతూ సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డీ వ్యాపారస్తులైన ఏకాంబర రెడ్డి, నాగిరెడ్డి, అనురాధ, కుసుమ, భారతి, సుగుణ, సునీత, సరస్వతి, మల్లికార్జున, ఖాదరవల్లి ల దగ్గర నుంచి తాము 100కు 35 రూపాయల వడ్డీతో అప్పు చేసి తిరిగి వారి అప్పును మేము చెల్లించిన కూడా బాండ్లు, చెక్కులు మాకు తిరిగి ఇవ్వకుండా మమ్మల్ని ఇబ్బందికి గురి చేస్తున్నారని డీఎస్పీ కి ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియాలో తమపై అసభ్యకరమైన పోస్టులు పెడితే దుర్భాషలాడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సోషల్ మీడియాలో మా ఫోటోలను జత చేసి ఇష్టారాజ్యంగా దుర్భాషలాడి ఫేస్బుక్లో, యు ట్యూబ్ లలో షేర్ చేస్తున్నారన్నారు. కోర్టుకు వెళ్లి తమపై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నటువంటి వారిని పరువు నష్ట ధావా వేయడం కూడా జరుగుతుందని అన్నారు. సకాలంలో అప్పులు చెల్లించని వారిపై ఒత్తిడి తెచ్చి మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు.

## సమస్యాత్మక గ్రామాలలో నాకాబంది నిర్వహించిన
# రూరల్ సీ. ఐ. శ్యామ్ రావు

**స్త్రీలు, చిన్నపిల్లలు, వృద్ధులు, జోలికి వెళితే చట్టపరమైన చర్యలు తప్పవు. సీ. ఐ.**

**ముదిగుబ్బ, పల్లె సాక్షి ప్రతినిధి,మే 21 :** శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు ముదిగుబ్బ రూరల్ సి. ఐ,పట్నం ఎస్ ఐ.రాజశేఖర్,తాడిమర్రి ఎస్సై



కృష్ణవేణి,పోలీస్ సిబ్బంది తో కలిసి సమస్మాత్మక గ్రామాలైన పెద్దకోట్ల,సానే వారి పల్లి గ్రామాలలో బుధవారం నాకాబంది నిర్వహించి ఇరు వర్గాలకు చెందిన ఇళ్లను గడ్డివాములను ఇంటి పరిసరాల ప్రాంతాలను తనిఖీ చేసి గ్రామసభ నిర్వహించి ప్రజలకు సైబర్ నేరగాళ్ల ఉచ్చులలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని మరియు స్త్రీలు, చిన్నపిల్లలు, వృద్ధులు, పట్ల జాలి కలిగి ప్రవర్తించాలని వారి జోలికి వెళితే చట్టపరమైన కఠినంగా శిక్షలు తీసుకొనిబడునని అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని టూ వీలర్ నడిపే వారికి ఎలిమెంట్ తప్పనిసరి అని రోడ్డు ప్రమాదంలో అరికట్టాలని చట్టాన్ని అధికమించరాదని తీవ్ర ఇబ్బందులు పడతారని కక్షలు కార్పనాలకు దూరంగా ఉండాలని అందరూ కలిసి గ్రామాలలో సఖ్యతగా ఉండాలని ఎవరు చనికా వేషానికి లోన్ కాకుండా ప్రకృతిని తగలబెట్టరాదని సమాజంలో అందరూ బాధ్యతగా నైతిక విలువలను కలిగి జీవించాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని దేశ పౌరుడిగా నేరాలను అరికట్టడంలో పోలీసులకు సహకరించాలని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని. పెద్దలను గౌరవించాలని. ముదిగుబ్బ రూరల్ సి. ఐ. శ్యామ్ రావు తెలియజేశారు.

## వృద్ధులకు నిత్యవసర సరుకులతో పాటు,
# దుప్పట్లు పంపిణీ

**వృద్ధాశ్రమానికి అండగా ఉంటా : సుధాకర్**

**అమడగూరు, పల్లె సాక్షి ప్రతినిధి,మే 21 :** మండల పరిధిలోని చినగానిపల్లి గ్రామపంచాయతీ మారుతిపురం గ్రామస్తులు సుధాకర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో




బుధవారం గాజులపల్లి సమీపం లోని శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం లోని వృద్ధుల సంక్షేమం కోసం ఆశ్రమానికి నిత్యవసర సరుకుల తోపాటు, సీతాకాలం సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ శ్రీ మాతృ శ్రీ వృద్ధాశ్రమం నిర్వహకు రాలు అరుణ జ్యోతి వృద్ధులకు చేస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. భవిష్యత్తులో శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమానికి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు.ఎంతో కష్టపడి శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నడుపుతున్న ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిర్వాహకురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమం దృష్ట్యా, శీతాకాలం సందర్భంగా వృద్ధులకు నిత్యవసర సరుకులతో పాటు దుప్పట్లు పంపిణీ చేయడం పై సుధాకర్ కుటుంబ సభ్యులు ఆశ్రమానికి సహాయ సహకారాలు అందించడం పై వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ కుటుంబ సభ్యులు,వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు

# చల్లంగా చూడమ్మా గంగమ్మ తల్లి : ముఖ్యమంత్రి చంద్రబాబు

**ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్న సీఎం**

**కుప్పం శ్రీ ప్రసన్న తిరుపతి గంగ జాతరలో పాల్గొని, పట్టు వస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి దంపతులు**

**కుప్పం, పల్లె సాక్షి ప్రతినిధి,మే 21 :** చిత్తూరు జిల్లా కుప్పంలో బుధవారం పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్థానిక ప్రసన్న తిరుపతి గంగమాంబ జాతరలో కుటుంబసమేతంగా పాల్గొన్నారు. సతీమణి భువనేశ్వరితో కలిసి వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆలయం పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జాతర కావడంతో దంపతులు ఇరువురు టీటీడీ తరపున గంగమ్మకు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం సీఎం చంద్రబాబు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, అర్చకులు తీర్ధప్రసాదాలు అందించారు. ఏడాదికి ఒకసారి మాత్రమే లభించే గంగమ్మ విశ్వరూప దర్శనాన్ని చేసుకుని, రాష్ట్రాన్ని గంగమ్మ చల్లంగా చూడాలని, ప్రజలంతా సంతోషంగా ఉండాలని ముఖ్యమంత్రి కోరుకున్నారు. సీఎం చంద్రబాబుతో పాటు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ బోర్డు సభ్యులు, పలువురు నాయకులు జాతరలో పాల్గొన్నారు. గంగమ్మ





దర్శనానికి ముందుగా కుప్పం పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబుకు జిల్లా అధికారులు, స్థానిక టీడీపీ నేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గంగమ్మ దర్శనం అనంతరం సీఎం అమరావతికి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, డాక్టర్ బి ఆర్ డి సురేష్ బాబు, ఆలయ చైర్మన్ రవిచంద్రబాబు, టీడీపీ నాయకులు, ఆలయ పాలకమండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మినీ మహానాడు సూపర్ సక్సెస్.. ఎమ్మెల్యే డాక్టర్ థామస్

**గంగాధర నెల్లూరు నియోజకవర్గాన్ని పరిశ్రమల హబ్ నిర్మాణానికి కృషి చేస్తా..**

**మహానాడు కార్యక్రమంలో 25 అంశాలు ఆమోదం**

**ఎస్ఆర్ పురం పల్లె సాక్షి ప్రతినిధి,మే 21 :** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గాన్ని పరిశ్రమల హబ్ గా, నిర్మాణానికి














కృషి చేస్తా అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు బుధవారం గంగాధర నెల్లూరు నియోజకవర్గం మినీ మహానాడు ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు క్రాస్ రోడ్ లోని ఎస్ఎల్వీ కళ్యాణమండపంలో నిర్వహించారు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కు పసుపు జెండాలతో పూలవర్షంతో స్వాగతం పలికారు అలాగే క్రేన్ ద్వారా గజమాలతో ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ను ఘనంగా సన్మానించి సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కామర్స్ మాట్లాడుతూ ఈ మినీ మహానాడు సూపర్ సక్సెస్ అయిందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు అలాగే మినీ మహానాడులో 25 అంశాలను ప్రభుత్వ ఎమ్మెల్యే ఆమోదం తెలిపారు ఇంకా ఏదైనా కావాలంటే తనకు తెలియజేస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు ఎస్ఆర్ పురం మండలంలో బాలికల జూనియర్ కళాశాల ఫైర్ స్టేషన్ మంజూరు చేశానని అలాగే కార్వేటినగరం పెనుమూరు మండలాల్లో 50 పడకల ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు అలాగే చిత్తూరు తచ్చూరు జాతీయ రహదారి మన నియోజకవర్గంలో పరిధిలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నాను అని అన్నారు అలాగే కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి మూల స్తంభాలు అని కార్యకర్తల అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి



చేస్తానని ఏ కార్యకర్త ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ థామస్ భరోసా ఇచ్చాడు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ను తెలుగు యువత అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్ సన్మానించారు అలాగే వెదురు కుప్పం మాజీ మండలాధ్యక్షుడు మోహన్ మురళి కూడా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ ఆర్ పురం మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు జిల్లా తెలుగుదేశం నాయకులు గంధమనేని రాజశేఖర్ నాయుడు బి కే ఎన్ మునివర్ధనాయుడు, వేమన నాయుడు పైనేని మురళి, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు జయరాజ్, గంగాధర్ నెల్లూరు మండల అధ్యక్షుడు స్వామి దాస్ తెలుగుదేశం జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి కృష్ణం నాయుడు యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు నిరంజన్ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షుడు హేమాద్రి యాదవ్ పుల్లూరు బాబు మాధవ నాయుడు గజేంద్ర తిరుమల, అలాగే తిరుపతి శాసనసభ పరిశీలకులు భీమినేని చిట్టిబాబు నాయుడు, 6 మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు , క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జీలు, బూత్ కన్వీనర్లు, పంచాయతీ అధ్యక్షులు, అనుబంధం కమిటీ సభ్యులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# తిరుపతి (తుడా) చైర్మెన్‌గా డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

**తిరుపతి రూరల్, మే 21 (పల్లె సాక్షి ప్రతినిధి) :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్స్ దివాకర్ రెడ్డి తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (తుడా) చైర్మెన్ గా పట్టాభిషేకం మహోత్సవ అత్యంత ఘనంగా జరిగింది. సందర్భంగా తిరుచానూరు గ్రామ కమిటీ టీడీపీ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ మనసున్న నేత, సేవ మూర్తి డాలర్స్ దివాకర్ రెడ్డి కి శు భాకాంక్షలు తెలియజేశారు. దివాకర్ రెడ్డి అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే దివాకర్ రెడ్డి అని, దివాకర్ రెడ్డి తుడా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తారని భావించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లు తుడా చైర్మెన్ గా దివాకర్ రెడ్డిని నియమించడం జరిగిందని ఆయన ఆధ్వర్యంలో తుడా అభివృద్ధి మరింత ముందుకు వెళ్తుందని ఆశాభవం వ్యక్తం చేశారు, తెలుగుదేశం పార్టీలో నూతన ఉత్సాహం నెలకొందని, పసుపు సైనికుల





పండుగగా దివాకర్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం జరిగినదని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి, ప్రతి నాయకులకు, కార్యకర్తలకు ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## శారీరక మరియు మానసిక ఆరోగ్యం కావాలంటే

# ప్రతిఒక్కరు తప్పక యోగ చెయ్యాలి

**ఎన్ఎండి ఫిరోజ్**

**నంద్యాల :** అంతర్జాతీయ యోగా దిన మాసోత్సవ ప్రారంభ వేదుక కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంద్రా



కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి ఘనియా గారి చేతులా మీదుగా ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు పాల్గొని నంద్యాల ప్రజలతో కలిసి ఎన్ఎండి ఫిరోజ్ గారు వివిధ యోగసనాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ గారు మాట్లాడుతూ యోగ అనేది భారతీయ సంస్కృతి అందించిన గొప్ప బహుమతన్నారు. యోగ చేయడం వల్ల శారీరక మరియు మానసిక ఆరోగ్యం లభిస్తుందన్నారు. యావత్తు ప్రపంచం యోగ ఉపయోగాలు తెలుసుకొని యోగను తమ జీవితంలో భాగం చేసుకుంటున్నరాని దాని వల్ల ఎంతో మందికి మేలు జరుగుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా యోగ వల్ల ఎన్నో రోగాలు నయామవుతాయన్నారు. తాను కూడా పనుల బిజీ నుండి కాస్త ఉపషామానం కోసం తరుచూ యోగ చేస్తుంటాని తెలిపారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ గారు, యోగ గురువులు, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి జిల్లా ఉన్నతాధికారులు నంద్యాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ఛాంబర్ లోకి

# చొరబడటం తగునా

**మేయర్ మహమ్మద్ వసీమ్**

**అనంతపురం :** అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలోని నగర ప్రథమ పౌరుడైన మేయర్ ఛాంబర్ లోకి తెలుగుదేశం నాయకులు చొరబడటం తగదని మేయర్



వసీమ్ అన్నారు. బుధవారం టీడీపీ నేతలు మేయర్ ఛాంబర్ లోకి చొరబడి సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఫోటోలను పెట్టడాన్ని మేయర్ తప్పు బట్టారు. టీడీపీ నేతల తీరు తగదన్నారు. నా అనుమతి లేకుండా ఛాంబర్ లోకి ఎలా వస్తారని ప్రశ్నించారు. టీడీపీ నేతలకు కనీసం ప్రొటోకాల్ తెలియదా అని నీలాదీశారు. నా ఛాంబర్ లోకి ప్రవేశించందాన్ని చూస్తేదౌర్జన్యమే మీ విధానమా అని అందరూ అనుకొనే పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం ఫోటోలు పెట్టాలనుకుంటే కమిషనర్ ను సంప్రదించాలన్నారు. ఆ తర్వాతే అధికారికంగా పెట్టాలే కానీ చొరబడి పెట్టడం ఏ విధానం అన్నారు. జెడ్పీ కార్యాలయం లో టీడీపీ ఎమ్మెల్యేల తీరును ఖండిస్తున్నా మన్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు దౌర్జన్యం గా మహిళా చైర్ పర్సన్ ఛాంబర్ లోకి అనుమతి లేకుండా ఎలా వెళ్తారు అని తప్పు బట్టారు. కనీసంటీడీపీ నేతలకు సభ్యతా సంస్కారం తెలీదా అని నీలాదీశారు. రాష్ట్రంలో అమలు అవుతున్న రెడ్ బుక్ రాజ్యాంగం లో భాగంగా అనంతపురం లో కూడా అమలు చేస్తున్నారా అని గుర్తు చేశారు.

# బలహీన వర్గాలకు వెన్నుదండు అన్నా ఎన్టీఆర్

**చంద్రయ్య. జల్లయ్య త్యాగాలు మరవనివి..జిల్లా మహానాడులో ఎమ్మెల్యే జూలకంటి**

**పల్నాడు :** చైతన్యవంతమైన రాజకీయాలకు వేదిక తెలుగుదేశం పార్టీ అయితే బలహీన వర్గాలకు వెన్నుదండు అన్న ఎన్టీఆర్ అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి



బ్రహ్మానందరెడ్డి పురుద్ఘాటించారు. బుధవారం పల్నాడు జిల్లా కేం ద్రం నరసరావుపేట, భువనచంద్ర టౌన్ హాల్ నందు జరిగిన పల్నాడు జిల్లా స్థాయి మహానాడు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని, ఆయన మాట్లాడారు. దేశ రాజకీయాల్లో విప్లవాత్మక సంస్కరణ తీసుకొచ్చిన పార్టీ.. టీడీపీ అని గుర్తు చేశారు. ప్రజాహితం కోసం అన్న ఎన్టీఆర్ అనునిత్యం పరితపించారని చెప్పుకొచ్చారు. పేదలకు ప్రాథమిక అవసరాలైన కూడు, గూడు, గుడ్డ అందించేందుకు అహర్నిశలు పాటు పడ్డారని వివరించారు. సమాజంలో సగభాగమైన ఆడబిడ్డలకి ఆస్తిలో సమాన హక్కు కల్పించి.., నవ సంస్కరణలకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వాములను చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని వివరించారు. ఆ మహనీయుడు వేసిన బాటల్లోనే పార్టీ అధినేత చంద్రబాబు, లోకేష్ అనుసరిస్తున్నారని చెప్పుకొచ్చారు. నిరంతర శ్రామికుడు, అనుసరగని పోరాట యోధుడు చంద్రబాబు అని కొనియాడారు. 75 ఏళ్ల వయస్సు లో ఆయన కృషి, పట్టుదల చూసి కేడర్ చాలా నేర్చుకోవాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రం కోసం.. రాష్ట్రాభివృద్ధి కోసం.. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని పునరుద్ఘాటించారు. నవతర పరిపాలనకు ఆధునిక సాంకేతికతను జోడించి.., అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కడప జిల్లా వేదికగా ఎంతో ఘనంగా జరగనున్న మహానాడు కార్యక్రమానికి పల్నాడు జిల్లా నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలి రావాలని కోరారు.

**చంద్రయ్య..జల్లయ్య త్యాగాలు మరవనివి...** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలైన చంద్రయ్య, జల్లయ్య త్యాగాలు మరవనివి అని ఎమ్మెల్యే జూలకంటి వెల్లడించారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తలు పార్టీ తప్పకుండా ఆదుకుంటుందని వివరించారు. పార్టీ కోసం ప్రాణ త్యాగం చేసిన చంద్రయ్య ను గుర్తు చేసుకుంటూ ఆయన కుమారుడు వీరాంజనేయులు కు ప్రభుత్వ ఉద్యోగం అందజేసి చంద్రబాబు ఆదుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ విప్ జీవి ఆంజనేయులు, నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షుడు కొమ్మలపాటి శ్రీధర్ బాబు, టిడిపి ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగాంధ్రకు శ్రీకారం

## యోగా జీవితంలో భాగం కావాలి...జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి :** యోగాంధ్ర సాధన లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన యోగాభ్యాస కార్యక్రమానికి జిల్లాలో శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా నెల రోజులపాటు నిర్వహించనున్న యోగా మంత్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ప్రా రంభించారు. యోగా ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక పట్టణంలోని సాయి ఆరామం నందు యోగా భ్యాస కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ బుధవారం ప్రారంభించారు. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం దేశవ్యాప్తంగా భారీ ఎత్తున జరగనుంది. రాష్ట్రంలో ఆరోజు విశాఖపట్నంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ వేడుకకు గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో నెల రోజుల ముందునుంచే యోగా అభ్యాసన, విస్తృత అవగాహనా కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభించారు. వందలాదిమంది



వివిధ వర్గాలకు చెందిన ప్రజలు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఆరోగ్యమే మహా భాగ్యమని, ఆరోగ్య సాధనకు యోగా ఒక చక్కని మార్గమని అన్నారు. రక్తపోటు, మధుమేహం లాంటి జీవనశైలి వ్యాధులను నియంత్రించే దుకు యోగా దోహదపడుతుందని చెప్పారు. పిల్లలనుంచి పెద్దలు వరకు, స్త్రీపురుష బేధం లేకుండా ప్రతీఒక్కరూ యోగాను అభ్యసించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు చంద్రశేఖర్ రెడ్డి, క్రీడల అధికారి ఉదయ్ భాస్కర్, డిఆర్డిఎపిడి నరసయ్య, వ్యవసాయ అధికారి సుబ్బారావు, డిఎంహెచ్ఓ ఫిరోజ్ బేగం, టూరిజం అధికారి ప్రతాప్ రెడ్డి, డి.ఐపిఆర్ ఓ వేలాయుధం, ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## చెరువుల పునరుద్ధరణకు..

# చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**అనంతపురం :** చెరువుల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని



మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి అమలు మరియు పర్యవేక్షణ కమిటీ ( డి ఎల్ ఐ %డ% ఎంసీ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులతో చెరువుల పునరుద్ధరణ, నవీకరణ పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న చెరువులు బలోపేతానికి చర్యలు చేపట్టడం జరుగుతోందని, ఇందులో శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన 411 చెరువులు, అనంతపురం జిల్లాకు సంబంధించి 96 చెరువులను పూర్వస్థితికి తీసుకురావడంలో భాగంగా ఈ ప్రక్రియ చేపట్టడం జరుగుతోందని, ఇందుకు జిల్లాలో చెరువులను గుర్తించి తగిన ప్రతిపాదనలను రాష్ట్ర కమిటీకి పంపించాలన్నారు. ఇప్పటికే 29 చెరువులను గుర్తించడం జరగగా, మిగిలిన చెరువులను కూడా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పండమేరు పైభాగాన, మరవవంక, నడిమివంక పైభాగాన ఉన్న చెరువులను కూడా ఇందులో ఎంపిక చేసి ఆయా చెరువులను కూడా బలోపేతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, డ్వామా పిడి సలీం బాషా, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, మైనర్ ఇరిగేషన్ ఈఈ రాము, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ అధికారి స్వరూప్ కళ్యాణ్, కేంద్రీయ జల సంఘం ఏడి సిహెచ్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఆదేశాలతో...

# శక్తి గురించి విస్తృతంగా అవగాహన

**పుట్టపర్తి క్రైమ్ :** శక్తి యాప్ యొక్క ప్రాధాన్యత ఆవశ్యకత గురించి విద్యార్థులు, మహిళలకు , బాలికలకు విస్తృతంగా శక్తి బృందాలు, పోలీసులు అవగాహన కల్పిస్తున్నారుబుధవారం జిల్లాలోని



సబ్ డివిజన్ పరిధిలో శక్తి బృందాల సిబ్బంది, రైల్వేస్టేషన్లో, బస్టాండ్, ఇతర పబ్లిక్ ప్రదేశాలు, గ్రామీణ ప్రాంతాల్లో బాలికలు,విద్యార్థులు, మహిళలకు శక్తి యాప్ యొక్క ఆవశ్యకత ప్రాధాన్యత ప్రయోజనాలు ఉపయోగాలు గురించి విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి ప్రతి ఒక్క మహిళ మీ యొక్క ఫోన్లో శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకొని ఆపద సమయంలో శక్తి యాప్ ద్వారా పోలీస్ వారు తక్షణ సహాయం పొందాలని సూచించారు. డయల్ 112, SOS బటన్ ఆపద సమయంలో ఉపయోగించుకోవచ్చు అని, శక్తి బృందాలు అవగాహన కల్పించారు.

## భారత సైనికుల సేవలకు గౌరవంగా, ఆపరేషన్ సింధూర్ అనంతరం

# ఎస్ఆర్ఐటి కళాశాల నుండి రూ.10 లక్షల విరాళం

**అనంతపురం :** దేశ రక్షణ కోసం నిరంతరం ప్రాణాలను తృణప్రాయంగా భావించి సేవలందిస్తున్న భారత సైనికుల పట్ల కృతజ్ఞతగా, అనంతపురంలోని శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (SRIT) తరపున రూ. 10,00,000/- (పది లక్షలు రూపాయలు) విరాళాన్ని భారత సైన్యానికి అందజేశారు. ఈ విరాళం ముఖ్యంగా ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత సైనికులు ప్రదర్శించిన సాహసానికి, త్యాగానికి గుర్తింపుగా అందించబడింది.



ఈ సందర్భంగా, ఎస్ఆర్ఐటి కళాశాల ఛైర్‌పర్సన్ శ్రీమతి జొన్నలగడ్డ పద్మావతి (మాజీ ఎమ్మెల్యే) మరియు వైస్ చైర్మన్ డాక్టర్ ఎం. రంజిత్ రెడ్డి కలిసి, ఈ విరాళాన్ని హైదరాబాద్‌లోని తెలంగాణ %డ% ఆంధ్ర సబ్ ఏరియాకు చెందిన ప్రముఖ సైనికాధికారులు బ్రిగేడియర్ నంజుందేశ్వర ఎన్.వి. గారు, కర్నల్ వి. సురేష్ గౌడ్ సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ: "దేశ రక్షణ కోసం పనిచేసే ప్రతి సైనికుడికి మనం రుణపడి ఉంటాం. ఈ విరాళం మా కళాశాల తరపున అర్పించిన ఒక చిన్న నివాళి మాత్రమే. విద్యాసంస్థలుగా మేము యువతలో దేశభక్తిని పెంపొందించాలి. మన విద్యార్థుల్లో జాతీయ స్పృహ కలిగించడమే మమ్మల్ని ముందుకు నడిపించే లక్ష్యం." "ఇది కేవలం ఆర్థిక సహాయం కాదు మనం భారత సైన్యానికి, వారి కుటుంబాలకి పక్కన నిలిచామనే భరోసా. ఈ చర్య ద్వారా యువతలో దేశపట్ల బాధ్యతను కలిగించడమే లక్ష్యం."అన్నారు.

## ఈనెల 24 న జరిగే సత్యసాయి జిల్లా టీడీపీ మహానాడు

## ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సవితా ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యేలు ,జిల్లా టీడీపీ అధ్యక్షులు అంజినప్ప

**పుట్టపర్తి** పుట్టపర్తి మండలం కప్పలబంద వద్ద జిల్లా టీడీపీ కార్యాలయంలో ఈనెల 24 న నిర్వహించే జిల్లా టీడీపీ మహానాడు ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి సవితమ్మ తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు కొల్లుకుంట అంజినప్ప,కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ ,ఇతర టీడీపీ నాయకులు బుధవారం టీడీపీ జిల్లా కార్యాలయాన్ని పరిశీలించారు. టిడిపి జిల్లా మహానాడు కార్యక్రమాన్ని తొలి సారి సత్యసాయి



జిల్లాలో నిర్వహించబోయే స్థలాన్ని వారు పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు ,జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి సవితా ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పార్టీ జిల్లా అద్యక్షులు కొల్లకుంట అంజినప్ప కోరారు. ఈ కార్యక్రమంలో సామకోటి ఆది నారాయణ, బోయ రామాంజనేయులు , విజయ్ కుమార్ ,శ్రీరామ్ రెడ్డి ,పుల్లప్ప ఆదినారాయణ రెడ్డి , మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ ,సాలక్క గారి శ్రీనివాసులు , శ్రీ రామ్ నాయక్ బొమ్మయ్య , రామారావు, లక్ష్మీపతి , గంగన్న ,టీడీపి నాయకులు కృష్ణ మోహన్ నాయుడు గారు ,తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# నీటి గుమ్మిలకు...

# మరమ్మత్తులు...



## "పల్లెసాక్షి" కథనానికి స్పందించిన పంచాయతీ అధికారులు

## కృతజ్ఞతలు తెలుపుతున్న కాలనీవాసులు...





**పెద్దకడబూరు మే 21,టుడే పల్లెసాక్షి :** మండల కేంద్రమైన పెద్దకడుబూరులో దళిత కాలనీలో గత పది రోజుల క్రిందట నీటి గుమ్మిలు చెడిపోవడంతో "పల్లె సాక్షి" పత్రికలో ప్రచురితమైన వార్త కు స్పందించి గత రెండు రోజుల క్రిందట నీటి గుమ్మిల బోర్లను తీయించి రిపేర్ చేయించడం జరిగిందని కాలనీ ప్రజలు తెలిపారు. బుధవారం దళిత కాలనీలోని చెడిపోయిన నీటి గుమ్మిలకు కాల్ మీ ప్రజలు సహాయంతో మరమ్మతులు గ్రామపంచాయతీ అధికారులు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు తెలియజేస్తూ ఈ నీటి గుమ్మిలు చెడిపోవడంతో వాడుకోవడానికి చాలా ఇబ్బందికరంగా ఉండేదని పత్రిక రూపంలో వచ్చిన సందర్భంగా మాకు సమస్యను పరిష్కరించడం జరిగిందని కాలనీ ప్రజలు ఇటు పత్రికకు, అటు పంచాయతి అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు కోడిగుడ్ల ఏసేపు,రాజ్ కుమార్,డిష్ దానేలు,ఎర్రన్న, కొంతమంది యువకులు, తదితరులు పాల్గొన్నారు.

### సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలు - 2025ను

# పటిష్టంగా నిర్వహించాలి

**జిల్లా కేంద్రంలో 7 వెన్యూ కేంద్రాలలో పరీక్షలు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**అనంతపురం :** సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలు - 2025ను పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలు - 2025పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలను నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలను ఈనెల 25వ తేదీన ఆదివారం నిర్వహించడం జరుగుతుందని, ఈ పరీక్షలకు 2,546 మంది అభ్యర్థులు హాజరవుతారన్నారు. జిల్లాలో 7 వెన్యూ కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పేపర్-1 పరీక్ష ఉదయం 9:30 గంటల నుంచి 11:30 గంటల వరకు, పేపర్-2 పరీక్ష మధ్యాహ్నం 2:30 గంటల నుంచి 4:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్షల కోసం ఏడు మంది అధికారులను లోకల్ ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్లుగా నియమించామన్నారు. దేశంలోని 787 జిల్లాలలో 77 జిల్లాల్లో సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలను నిర్వహించడం జరుగుతోందని, జిల్లాలో అత్యంత జాగ్రత్తగా పరీక్షలను నిర్వహించాలన్నారు. సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలకు జిల్లా అబ్జర్వర్ గా ఎన్.యువరాజ్ ఐ.ఏ.ఎస్ ను నియమించడం జరిగిందన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. అన్ని కేంద్రాల వద్ద జామర్లను ఏర్పాటు చేయాలని, ముందు భాగం కనిపించేలా జామర్స్ ను ముందు, వెనక ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సెంటర్ ఇన్చార్జీలు ఎక్స్టెన్షన్ వైర్స్ పెట్టుకోవాలని, దానికి జామర్స్ ని కనెక్ట్ చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోని తరగతి గదుల్లో పవర్ పాయింట్స్ పనిచేసేలా చూడాలన్నారు. అన్ని కేంద్రాల వద్ద ఫ్రిస్కింగ్ చేపట్టడం చాలా ముఖ్యమని, అన్ని చోట్లా పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు. వెన్యూ సూపర్వైజర్లు పరీక్ష కేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్లు, తదితర అన్ని రకాల వసతులు కల్పించారా లేదా అనేది చూసుకోవాలన్నారు. యూపీఎస్సీ అధికారులతో లోకల్ ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్లు సమన్వయం చేసుకొని పని చేయాలని ఆదేశించారు. సీనియర్ జిల్లా అధికారులను రూటు అధికారులుగా నియమించడం జరిగిందన్నారు. అన్ని కేంద్రాల వద్ద బందోబస్తు పకడ్బందీగా ఉండాలని, అన్నిచోట్ల తాగునీరు, మొబైల్ టాయిలెట్లు, మెడికల్ టీంలను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని కేంద్రాలలోనూ నిరంతరం విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద బస్సులు ఆగేలా చూడాలని ఏపీఎస్ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు రాసే అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి అరగంట ముందు ఖచ్చితంగా చేరుకోవాలని, ఉదయం 9:30 గంటలకు పరీక్ష అంటే 9 గంటలకు గేటు మూసివేస్తారని, మధ్యాహ్నం 2:30 గంటలకు పరీక్ష అంటే 2 గంటలకు గేటు మూసివేస్తారన్నారు. తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఉండదని, ఈ విషయాన్ని అభ్యర్థులు గమనించి ముందుగానే పరీక్ష కేంద్రం వద్దకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ కు అనుమతి లేదన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలను నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, వెన్యూ సూపర్వైజర్లు, లోకల్ ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్లు మల్లికార్జునుడు, మల్లికార్జున రెడ్డి, తిప్పే నాయక్, రజిత, కళ్యాణి, రూట్ ఆఫీసర్లు లక్ష్మీనరసయ్య, సలీం భాష, రామచంద్రారెడ్డి, రామాంజనేయులు, రామసుబ్బారెడ్డి, కుష్బూ కొఠారి, తదితరులు పాల్గొన్నారు



# ఆరోగ్యశాఖ శాఖ పై "సత్యన్న" మార్కు

**దశాబ్దాలుగా అభివృద్ధికి దూరంలో ఉన్న ఆసుపత్రుల దశను మారుస్తున్న వైనం**

**పదవి చేపట్టిన ఏడాదికే ఆసుపత్రుల అభివృద్ధి**

**అభివృద్ధిని చూసి ఓర్వలేక 'సాక్షి' లో తప్పుడు రాతలు**

**ధర్మవరం :** ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా పదవి చేపట్టి ఏడాదికే సత్య కుమార్ యాదవ్ ఆరోగ్యశాఖలో తనదైన మార్కును చూపిస్తున్నారు. ఎన్నో దశాబ్దాలుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యలు పరిష్కరించి అధునాతన వైద్య సదుపాయాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఆర్థిక విషయంలో, ఆరోగ్య విషయంలో ఎంతో వెనుకంజులో ఉంది. వైసిపి హయాంలో దివాలా తీసిన రాష్ట్రం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. అన్ని రంగాల్లో విధ్వంసానికి గురైన రాష్ట్రం యొక్క పునర్నిర్మాణం జరుగుతోంది. రాయలసీమ ప్రాంతానికి చెందిన జగన్మోహన్ రెడ్డి తన హయాంలో రాయలసీమ ప్రాంతాన్నే విస్మరించారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో రాయలసీమ ప్రాంతంలోని ఏ ఒక్క ఆసుపత్రి అభివృద్ధి కూడా జరగలేదు. పులివెందుల పక్కనే ఉన్న అనంతపురం జిల్లా, ధర్మవరం గురించి అయితే అసలు పట్టించుకోలేదు. కరువు ప్రాంతాలను అభివృద్ధి చేయకుండా సహజ వనరులను దోచుకొని మరింత కరువు పరిస్థితులను సృష్టించారు. ఇదే కరువు ప్రాంతం నుండి వచ్చిన మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారు. మంత్రి సొంత నియోజకవర్గమైన ధర్మవరం పట్టణంలో రూ.30 కోట్లతో నూతన ఆసుపత్రి భవన నిర్మాణం కోసం నిధులు తీసుకొచ్చారు, దీనికి సంబంధించిన భూమి పూజ కూడా చేశారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సౌకర్యాలు ఉండాలనే ఉద్దేశంతో ఇప్పటివరకు ఆసుపత్రిలో 100 పడకలు మాత్రమే ఉండగా , మంత్రిగారు 150 పడకల ఆసుపత్రిగా రూపుదిద్దారు. కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం 10 పడకల డయాలసిస్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేసిన ఘనత సత్య కుమార్ యాదవ్ గారికే దక్కుతుంది. గతంలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే గత ఐదు సంవత్సరాల కాలంలో ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి సంగతి అటుంచితే కనీసం వాటి రిపేర్లు కూడా చేయించలేదు. సత్య కుమార్ పదవి చేపట్టిన వెంటనే ఆసుపత్రి దుస్థితి చూసి వాటి రిపేర్ల కోసం వెంటనే రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేయించారు. ఎంతో అధ్వానంగా ఉన్న రోడ్డును కూడా వెంటనే రిపేరు చేయించారు. మంత్రిగారు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ధర్మవరం ప్రజలు సత్య కుమార్ తమకు ఎమ్మెల్యేగా రావడం తాము చేసుకున్న అదృష్టమని ఆనందంగా ఉన్నారు. అయితే దశాబ్దాలుగా కానరాని అభివృద్ధి కేవలం ఏడాదిలోనే కళ్లకు కనిపిస్తున్నప్పటికీ , కేవలం బురద చల్లాలనే ఉద్దేశంతోనే 'సాక్షి' పత్రికలో అసత్య కథనాలు రాస్తున్నారు. సత్య కుమార్ అంటే ఏమిటో, ఆయన చేస్తున్న అభివృద్ధి పనులు అంటే ఏమిటో ధర్మవరం ప్రజలకు అడిగితే వారే చెబుతారు, ఇలా ఆయన గురించి ఎన్ని తప్పుడు కథనాలు రాసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరు. కేవలం ఏడాదికే ఇన్ని అభివృద్ధి పనులు చేస్తున్న సత్య కుమార్ ఇంకా మిగిలిన నాలుగు సంవత్సరాల్లో అభివృద్ధి ఎంతగా చేస్తారో ఊహించుకోవచ్చు. తమ నియోజకవర్గానికి ఎప్పటికీ సత్యకుమార్ యాదవే ఎమ్మెల్యే గా ఉండాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారు.



# అట్టహాసంగా ప్రారంభించిన 100 పడకల ఆసుపత్రి

**పద్మశ్రీ మాచాని సోమప్ప తర్వాత బీవీ మోహన్ రెడ్డి అభివృద్ధి చేశారు..క్రిటికల్ కేర్ తో పాటు గుండె వైద్యులను అందుబాటులోకి తెస్తాం**

**ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటుకు కేంద్రానికి ప్రతిపాదన...ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి**

**ఎమ్మిగనూరు మే 21 పల్లె సాక్షి** ఎమ్మిగనూరు 100 పడకల ఆసుపత్రిని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారి చేతులు మీదుగా అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ పెద్దసంకల్పంతో మాచాని సోమప్ప స్థలాలు ఇస్తే ఎమ్మెల్యేగా, మంత్రిగా బీవీ మోహన్ రెడ్డి అభివృద్ధిని చేశారని గుర్తు చేశారు. ఆయన చేసిన అభివృద్ధి నేటికీ కంటికి కనబడుతూనే ఉందన్నారు. నాడు 30 పడకల ఆస్పత్రికి ప్రారంభమై నేడు వంద పడకల ఆసుపత్రిగా నా చేతుల ద్వారా ప్రారంభించడం సంతోషకరంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆశీర్వాదంతో నాబార్డ్ నిధులు కింద ఈ ఆసుపత్రి నిర్మాణానికి 13 కోట్లు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. 2014-19లో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి మంజూరు చేయించడం జరిగిందని, అయితే గత వైసిపి ప్రభుత్వం కేవలం శిలాఫలకం మార్చారు తప్ప నిర్మాణం చేపట్టకుండా వైసీపీ కాలయాపన చేసిందని విమర్శించారు. పద్మశ్రీ మాచాని సోమప్ప తర్వాత ఎమ్మిగనూరు అభివృద్ధి చేసింది నా తండ్రి మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. ఆసుపత్రికి క్రిటికల్ కేర్ అతి త్వరలోనే అందుబాటులోకి తీసుకొచ్చి, అత్యవసర వైద్య సేవలకు అందించేందుకు వీలు ఉంటుందన్నారు. అలాగే గుండె వైద్య నిపుణుల డాక్టర్లను కూడా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే కర్నూల్ - మంత్రాలయం వయా ఎమ్మిగనూరు రైల్వే లైన్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నానని, అలాగే ఎమ్మిగనూరు - కర్నూల్ నేషనల్ హైవే నిర్మాణానికి పట్టుదలతో ఉన్నామన్నారు. అలాగే బైపాస్ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సీఎం చంద్రబాబు ఆశీర్వాదంతో కేంద్ర ప్రభుత్వానికి వారం రోజుల్లోనే డివో లేఖను అందించేందుకు ఢిల్లీకి బయలుదేరుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మిగనూరు అభివృద్ధి గురించి ఇతర ప్రాంతాల వారు చర్చించే విధంగా చేసి చూపెడతానని పేర్కొన్నారు. ఎమ్మిగనూరు ఆసుపత్రి డెలివరీస్ లో రాష్ట్రంలో మొదటి స్థానం రావడం పట్ల వైద్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ శ్రీనివాసులు, డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి, ఆసుపత్రి సూపర్డెంట్ సుధా, వైద్యులు మల్లికార్జున, బాలాజీ, చిరంజీవి, భార్గవ్, సమీరా, హెచ్ డి సి సభ్యులు వాల్మీక రామకృష్ణ నాయుడు, సురేష్ చౌదరి, అంబేద్కర్, కమిషనర్ గంగిరెడ్డి, వైద్య సిబ్బంది విష్ణు, దొరబాబు, పార్టీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎం కృష్ణ

# గ్రేడ్ వన్ కమిషనర్ గా ప్రమోషన్

**కమిషనర్ గారికి ఘన సన్మానం చేసినటువంటి బీసీ ఫెడరేషన్ నాయకులు**

**ఆదోని,మే,21,టుడే పల్లెసాక్షి :** డివిజన్ బీ.సీ. ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాడు అధ్యక్షతన బీసీ కార్యాలయం నందు మూడో వార్షికోత్సవము సందర్భంగా కేక్ కట్ చేయడమైనది. అలాగే తదనంతరం మున్సిపల్ కమిషనర్ ఎం కృష్ణ, గ్రేడ్ టూ కమిషనర్ నుంచి గ్రేడ్ వన్ కమిషనర్ గా ప్రమోషన్ పొంది నందుకు, మరియు బదిలీపై వెళ్లకుండా ఇక్కడే సేవలు చేస్తున్నందుకు గౌరవప్రదం గా మా బీసీ ఫెడరేషన్ తర పున ధన్యవాదాలు తెలుపు తూ ఘనంగా సన్మానం చేయడమైనది. అలాగే మన ఆదోని పట్టణము నందు ఉన్నటువంటి కొన్ని సమస్యల గురించి మాట్లాడడమైనది. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు, దేశెట్టి ప్రకాశ్,దనాపురం శేషన్న, కత్తి హనుమంతరావు రిటైర్డ్ ఎమ్మార్వో షేక్ శావలి, కట్టి గౌరవ సలహాదారులు వీరభద్ర, పట్టణ ఉపాధ్యక్షులు ఎం రామకృష్ణ, గడిగ రాందాస్, జనరల్ సెక్రెటరీ బోయ మల్లేశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.







### మృతుడి కుటుంబానికి

# ఆర్థిక సహాయం

**మంత్రాలయం మే 21 టుడే పల్లె సాక్షి (వి.వెంకట్ రాజు)** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన హరిజన హనుమంతప్ప కుటుంబానికి వైసిపి నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం సాయంత్రం హరిజన హనుమంతప్ప గుండె పోటు తో మరణించాడు. విషయం తెలుసుకున్న రాంపురం రెడ్డి సోదరులు మాజీ వైస్ ఎంపిపి వెంకోబ, స్థానిక వైసిపి నాయకులు మజ్జిగ రోగప్ప బొజ్జప్ప నారాయణ లను హనుమంతప్ప కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సాయం కింద 10 వేలు రూపాయలు ఇవ్వాలని వారి కుటుంబానికి మేమున్నామని బరోసా ఇవ్వాలని ఆదేశించారు. వారి సూచన మేరకు బుధవారం హనుమంతప్ప మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రూ 10 వేల రూపాయల నగదును అందజేశారు.



### వడ్డె బాలరాజు కుటుంబానికి ఎప్పుడూ

# అండగా ఉంటాం

**మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి.**

**మంత్రాలయం మే 21 టుడే పల్లె సాక్షి (వి.వెంకట్ రాజు)** వడ్డె బాలరాజు కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటామని వైసిపి నాయకులు మాజీ టిటిడి పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి భరోసా ఇచ్చారు. బుధవారం స్థానిక రామచంద్ర నగర్ కాలనీలో వడ్డే బాలరాజు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మంగళవారం రాత్రి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన వడ్డే బాలరాజు ఇంటికి చేరుకొని భౌతికకాయాన్ని చూసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట వైసిపి పాటు మండల అధ్యక్షులు గుర్రెడ్డి భీమారెడ్డి మండల ఇన్ చార్జ్ సి. వి. విశ్వనాథ్ రెడ్డి గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వడ్డే నారాయణ, జనార్దన్ రెడ్డి గంగపుత్ర సంఘం అధ్యక్షులు శాంతయ్య తదితరులు ఉన్నారు





### నేడు రాప్తాడు నియోజకవర్గ

# మినీ మహానాడు

**నసనకోట తిరుమల దేవర దేవస్థానం కళ్యాణమండపం వేదికగా మహానాడు**

**పెద్ద ఎత్తున తరలి రావాలని ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు**

**అనంతపురం :** నేడు రాప్తాడు నియోజకవర్గ మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. మహానాడుకు సంబంధించిన ఏర్పాట్లపై ఎమ్మెల్యే సునీత అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో చర్చించారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి జరుగుతున్న మహానాడు కావడంతో పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వచ్చేలా చూడాలని నాయకులకు సూచించారు. రామగిరి మండలం నసనకోట తిరుమల దేవర దేవస్థానం కళ్యాణమండపం వేదికగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకురాలు ఆదోని కృష్ణమ్మ ఇతర ముఖ్య నాయకులు పాల్గొంటారని ఎమ్మెల్యే సునీత తెలిపారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి జరుగుతున్న మహానాడు కావడంతో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి అన్ని విభాగాల నాయకులు కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. మహానాడు వేదికగా గత రెండేళ్లుగా జరిగిన పరిణామాలు, పార్టీ అధికారంలోకి వచ్చిన తీరు కార్యకర్తలు ఎదుర్కొన్న ఇబ్బందులు వంటి అంశాల గురించి చర్చించనున్నట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డు, కండువా ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా మహానాడు వేదికగా నిర్ణయాలు తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు.



# అనాధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం

**పోరుమామిళ్ల, మే :21: పల్లె సాక్షి :** కడప జిల్లా కాసినాయన మండలం బాలమ్మ సత్రం అనాధాశ్రమంలో బుధవారం బెంగళూరుకు చెందిన కొండవీటి రాజా రమేష్, అంబిక కుమార్తె చరణ్య పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శ్రీనివాసులు, పి. గురివిరెడ్డి, చాపాటి నారాయణరెడ్డి, భాస్కర్ రెడ్డి, ఓబయ్య మాట్లాడుతూ లక్షలు, కోట్లు సంపాదిస్తున్న సంపాదించిన సంపదలో సంతోషం ఉండదని మనం సంపాదించిన వాటిలో వృద్ధులకు, పేదలకు అన్నదానా నికి సహకారం అందించినప్పుడు వచ్చే ఆనందం మరి ఎందు లోనూ ఉండదని పేర్కొన్నారు. ఎవరు లేని అవ్వ తాతలకు మనము ఉన్నామని భరోసా కల్పించి మన పుట్టినరోజు వేడు కల్లో, శుభకార్యాలలో ఆరోజు వారికి పలకరించి భోజనానికి వారితో పాటు మనం పాల్గొనడంలో ఉన్న సంతోషం మరి ఎందులో లేదన్నారు. అనంతరం రాజా రమేష్, అంబిక కు మార్తె చరణ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అవ్వ, తాతలకు భోజన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా అవ్వ, తాతలు మాట్లాడుతూ దాతలు మాకు మంచి విందు భోజనం ఏర్పాటు చేసిన శరణ్య నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో బాలమ్మ సత్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

# నేలకు ఒరుగుతున్న విద్యుత్ స్తంభాలు

## ప్రమాదం జరిగితే అధికారుల బాధ్యత వహించాలి...
## పట్టించుకోని విద్యుత్ అధికారులు....గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం

**పెద్దకడబూరు మే 21(టుడే పల్లెసాక్షి )** మండలం పరిధిలోని హులికన్వి గ్రామంలో స్మశాన వాటికలో విద్యుత్ స్తంభం నేలకోరిగి విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని అలాగే ప్రధాన రహదారి పంట పొలంలో కూడా విద్యుత్ స్తంభం ఒరిగిందని పంట పొలాలకు వెళ్లే రైతులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని బుధవారం స్థానిక గ్రామ ప్రజలు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ విద్యుత్ స్తంభం పూర్తిగా శిథల వ్యవస్థలో ఉందని ఈ విషయాన్ని విద్యుత్ అధికారులకు,గ్రామ లైన్మెన్ లకు ఈ విషయం ఎన్నిసార్లు విన్నవించుకున్న ఇంతవరకు ఏ ఒక్కరూ





పట్టించుకోవడంలేదని వారు విద్యుత్ అధికారులపై మండిపడుతున్నారు. అలాగే ఎప్పుడు ఈ విద్యుత్ స్తంభాలు నేలకు ఒరుగు తాయో అని గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతు న్నారు. విద్యుత్ స్తంభాలు నుండి గ్రామ ప్రజలకు ఏ అపాయం జరిగిన విద్యుత్ అధికారలే బాధ్యత వహించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు హెచ్చరించారు. విద్యుత్ స్తంభాలు ఎక్కువ ఈదురు గాలులు వస్తే అటు ఇటు అల్లాడుతుందని ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని తీసివేసి ప్రజల ప్రాణాలును కాపాడాలని విద్యుత్ అధికారులను గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## విజయవంతమైన...
# మినీ మహానాడు

### స్థానిక ఎన్నికలు విజయం సాధించాలి
### భారీ పరిశ్రమ తీసుకువస్తాం

**వెల్దుర్తి మే 21( పల్లె సాక్షి)** వెల్దుర్తిలో నియోజకవర్గ మినీ మహానాడు . సీనియర్ నాయకులు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పత్తికొండ ఎమ్మెల్యే%ఎజు% శ్యాంబాబు మాజీ మంత్రి %ఖజు%.ప్రభాకర్



జిల్లా టిడిపి అధ్యక్షుడు తిక్క రెడ్డి కర్నూలు ఎంపీ నాగరాజు మరియు 5 మండలాల తెలుగుదేశం నాయకులు హాజ రయ్యారు. ఐదు మండలాల నుంచి భారీ సంఖ్యలో మహిళా కార్యకర్తలు నాయ కులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై మినీ మహానాడు ను విజయవంతం చేశారు వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత సంవత్సరంలోపే అభివృద్ధి జరిగింది పత్తికొండలో జ్యూస్ ఫ్యాక్టరీ రోడ్లు ఎమ్మెల్యే శ్యాం బాబు కృషి వలన ఇవి జరిగాయి మరియు మండలాలలో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ వెల్దుర్తిలో బీసీ గురుకుల పాఠశాల సొంత భవనం తెలుగుదేశం ప్రభుత్వం లో ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుంది. హంద్రీనీవా కాల్వ వెడల్పు పనులు కాల్వకు ఛానళ్లు మరియు వెల్దుర్తి క్రిష్ణగిరి మండలాలు కరువు మండల లు వెల్దుర్తి మండలానికి నేషనల్ హైవే ఉన్నది మరియు రైల్వే స్టేషన్ రైలు మార్గం అందుబాటులో ఉన్నది. క్రిష్ణగిరి వెల్దుర్తి మండలాల మధ్యన సీఎం చంద్రబాబును అడిగి ఒక పెద్ద పరిశ్రమ వచ్చేలా చూస్తామని ఈ పరిశ్రమ వస్తే అందరికీ పని దొరుకుతుందని %వీు%నాగరాజు మరియు శ్యాంబాబు కలసి తీసుకు వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఎంపీ అన్నారు అన్ని చెరువులకు చెరువులకు నీళ్లు నింపేలా చూస్తాం ప్రతి ఎకరాకు నీరు పారేలా %ఖజు% కుటుంబం పత్తికొండ నియోజకవర్గం అన్ని రకాల అభివృద్ధి చేస్తాం పత్తికొండ ఎమ్మెల్యేగా ఎప్పుడు కే ఈ వారి ఎమ్మెల్యేగా ఉంటారు. కే ఈ అంటే అభివృద్ధి అభివృద్ధి అంటే కె ఈ స్థానిక సంస్థల తెలుగుదేశం విజయం సాధించాలని గ్రామాల్లో కార్యకర్తలకు అండదండలుగా ఉండి వారిని చూసుకుంటేనే మరల మనం అధికారంలోకి వస్తామని ప్రజలను విస్మరిస్తే అధికారం కోల్పోతాము ప్రజలే దేవుళ్ళు గ్రామాల్లో నాయకులు కలసికట్టిగా ఉండాలని స్థానిక సంస్థల ఎన్నికలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని. విజయం సాధిస్తాం కార్యకర్తను విస్మరిస్తే మనుగడ కష్టం, స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీలు, జెడ్పిటిసి, సర్పంచులు మొత్తం తెలుగుదేశం గెలవాలని అలా గెలిస్తే జిల్లా పరిషత్ చైర్మన్ పదవి వెల్దుర్తికి రావచ్చు తెలుగుదేశాన్ని నమ్ముకున్న కార్యకర్తను విస్మరించవద్దు ప్రతి కార్యకర్తకు నియం చేయాలి అప్పుడే అన్ని సీట్లు మనకి వస్తాయి. మండలంలో గ్రామాలలో వర్గ బేధాలు ఉంటే కార్యకర్త చీలిపోతాడు పక్కనే వారు అదే సందు అని కార్యకర్తలను వారి ప్రక్క తిప్పుకుంటారు. అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నాయకులు సుబ్బారాయుడు సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్ తెలుగుదేశం మండల అధ్యక్షుడు బలరాం గౌడ్ తెలుగుదేశం నాయకులు కాంత రెడ్డి తెలుగు యూత్ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్గుంటుపల్లివెంకట్రాముడు మాజీ తెలుగుదేశం అధ్యక్షుడు జయరాముడు రామచంద్రుడు తుగ్గలి తెలుగుదేశం సీనియర్ నాయకులు నాగేంద్రమద్దికేర టిడిపి నాయకులు సాంబశివరెడ్డి, క్రిష్ణగిరి నాయకులు నబి శ్రీరాములు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట్ రాముడు ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# పదవులు జగనన్న ఇచ్చిన బాధ్యత

### వైకాపా సమన్వయకర్త-డాక్టర్ గజ్జల

**బెల్లంకొండ మే 21,పల్లె సాక్షి,** పార్టీ శ్రేణులకు జగనన్న ఇచ్చిన పదవులు పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడానికి ప్రజలకు అండగా నిలబడడానికి ఇచ్చిన



బాధ్యత అని సత్తెనపల్లి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి అన్నారు. వైయస్సార్సీపీ రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీగా నియమి తులైన పాలూరి రాజశేఖర్ రెడ్డి పల్నాడు జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులుగా నియమితులైన మద్దం శ్రీనివాసరావు పల్నాడు జిల్లా బూత్ కమిటీ విభాగ అధ్యక్షులుగా ఇందూరి నరసింహారెడ్డి నియమితులైన వారికి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో ఆయన మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన పదవులతో పార్టీ ప్రతిష్టతకు పాటుపడాలన్నారు. పాలక ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలన్నారు.ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ..వారికి అండగా నిలబడాలన్నారు.పదవులు పొందిన పాలూరి రాజశేఖర్ రెడ్డి మద్దం శ్రీనివాసరావు ఇందూరి నరసింహారెడ్డి లు మాట్లాడుతూ ఇచ్చిన పదవులను బాధ్యతతో నెరవేరుస్తామన్నారు.పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జిల్లా పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త గజ్జల సుదీర్ భార్గవ రెడ్డికి ఎప్పుడు రుణపడి ఉంటామన్నారు.పార్టీ బలోపేతానికి సైనికునిలా పనిచేస్తామన్నారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సత్తెనపల్లి నియోజకవర్గ వైకాపా అభ్యర్థి డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డిని అసెంబ్లీ లో చూడాలన్నదే తమ లక్ష్యం అన్నారు.

## హెల్మెంట్ ధరిద్దాం.. ప్రాణాలను
# కాపాడుకుందాం..

**బెల్లంకొండ మే 21,పల్లె సాక్షి,** మండల పరిసరాల ప్రాంతం ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు కచ్చితంగా ధరించి తమ అమూల్యమైన ప్రాణాలను కాపాడుకోవాలని



బెల్లంకొండ ఎస్సై, డి.ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురైనప్పుడు వారు హెల్మెట్ ధరించకపోవడం వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయ న్నారు. మీరు మీ ప్రాణాలను కాపాడుకొనుటకు హెల్మెట్ ను ధరించాలని ఆయన ప్రజలకు తెలియజేశారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనం నడిపిన వారిపై చట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మొదటిసారి హెల్మెట్ లేకుండా పట్టుబడితే అపరాధ రుసుం రెండవసారి పట్టుపడితే బైక్ సీజ్ చేయటం జరుగుతుందన్నారు.

## అక్రమ కర్ణాటక మద్యం స్వాధీనం...
# నిందితుడు అరెస్ట్

### నిందితుడు పారిపోతుండగా వెంబడించి పట్టుకున్న ఇస్వి పోలీసులు

**ఆదోని,మే,21,టుడే పల్లెసాక్షి** కర్ణాటక మధ్యాహ్నం అక్రమంగా సిరుగుప్ప నుండి ఆదోనికి తరలిస్తుండగా సంతకల్లురు గ్రామ సమీపంలో ఆటోలో తరలిస్తున్న కర్ణాటక మధ్యాహ్నం




స్వాధీనం చేసుకున్నారు ఇస్వీ పోలీసులు. ఇస్వీ ఎస్ .ఐ నాయక్ తెలిపిన వివరాలు మేరకు.. ఆదోని పట్టణంలోని ఇందిరానగర్ చెందిన బోయ వీరేష్ (41 సంవత్సరాలు)అనే వ్యక్తి కర్ణాటక నుండి ఆదోనికి అక్రమంగా కర్ణాటక మధ్యాన్ని తరలిస్తుండగా నిందితుడిని వెంబడించి పట్టుకున్నామన్నారు. నిందితుడు నుండి తొమ్మిది బాక్సుల కర్ణాటక టెట్రా మద్యాన్ని ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు వీరేష్ ను విచారణ అనంతరం కోర్టులో హాజరు పరుస్తున్నట్లు ఇస్వీ ఎస్సై డాక్టర్ నాయక్ తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్స్ వీరభద్ర, కిరణ్ పాల్గొన్నారు

## కడపలో మినీ మహానాడు...
# విజయవంతం చేద్దాం

### పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే



**కడప బ్యూరో, మే: 21: పల్లె సాక్షి :** కడప నగరంలోని రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో





బుధవారం పోలిట్ బ్యూరో సభ్యులు & కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ విప్ & కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, పార్టీ అబ్జర్వర్ కుసుమ కుమార్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి,రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి హరి ప్రసాద్, దుర్గ ప్రసాద్ పా ల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో కడప అభివృ ద్ధిపై మరియు రాబోయే మహా నాడు ఏర్పాట్లపై చర్చించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కడపలో బుగ్గవంక పునరు ద్ధరణ, పారిశ్రామిక కేంద్రాల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాల్లో సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధను ఈ సందర్భంగా వివరించారు.ఇటీవల "ఆపరేషన్ సింధూర్" సమయంలో వీరమరణం పొందిన తెలుగు జవాన్ మురళీ నాయక్ గారి త్యాగాన్ని స్మరిస్తూ, ఘన నివాళులు అర్పించారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరుగనున్న మహానాడు కోసం నియోజకవర్గం నుంచి బలమైన ప్రాతినిధ్యం ఉండాలని నేతలు సూచించారు.ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జులు, కార్యదర్శులు, యువనేతలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## దివంగత నేత నారాయణరెడ్డి 8 వర్ధంతి...
# నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

**వెల్దుర్తి మే 21 పల్లె సాక్షి )** దివంగత నేత చెరుకులపాడు నారాయణరెడ్డి ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, అభిమానులు, వైసిపి కార్యకర్తలు ఘన నివాళి అర్పించారు. చెరుకులపాడు గ్రామంలోని ఆయన సమాధి వద్ద చెరుకులపాడు నారాయణ రెడ్డి సతీమణి లిపత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ,లి వైఎస్ఆర్ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి క్రిష్ణగిరి ఎంపీపీ వెంకటరామిరెడ్డి ఐదు మండలాల వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పుష్పగుచ్చం ఉంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చెరుకులపాడు నారాయణరెడ్డి గారు ప్రజలకు చేసిన సేవలను స్మరించుకున్నారు. పత్తికొండ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో తాగునీటి సమస్యను పరిష్కరించి, మౌలిక వసతులు కల్పించేందుకు చెరుకులపాడు నారాయణరెడ్డి మొదటి ప్రాధాన్యత ఇచ్చే వారని గుర్తు చేసుకున్నారు.





ప్రజలతో మమేకపోవడంలో తనకు సాటిలేరు మరెవరిని నిరూపించు కున్న మంచి మనిషి తన భర్త నారాయణరెడ్డి గారు అని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారు ఈ సందర్భంగా అన్నారు. ప్రజలలో ఆయనపై ఉన్న అభిమానమే తనను 2019 ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచేలా చేసిందని గుర్తు చేశారు. తన భర్త హత్య కేసులో నిందితులకు న్యాయస్థానం తగిన శిక్ష వేసిందని చెప్పారు.ఈ తీర్పును చూసుకొని ఎటువంటి పరిస్థితుల్లో ప్యాక్షన్ జోలికి వెళ్లకుండా ఉండాలని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారు సూ చించారు. ఈ వర్ధంతి వేడుకలలో బంధుమిత్రు లు, శ్రేయోభిలాషులు పత్తికొండ నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం వర్ధంతి సందర్భంగా కర్నూల్ లో వృద్ధాశ్రమంలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.

APTEL 2022 / 16169

టుడే పల్లె సాక్షి

కర్నూలు నంద్యాల

# ఆదోని ఎమ్మెల్యే నోరు తెరిస్తే పచ్చి అబద్ధాలు

**కొత్త తరం కబ్జా ఘనత మీకే దక్కుతుంది..కృష్ణమ్మ ఎమ్మెల్యే అయితే మొదట సంతోషించే వ్యక్తి నేనే**

**కూటమి నాయకులపై ఫైర్ అయిన మాజీ ఎమ్మెల్యే**

**ఆదోని,మే,21,టుడే పల్లె సాక్షి** ఆదోని కూటమి నాయకుల పై తనదైన శైలిలో మండిపడ్డారు ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇంటింటికి రేషన్ సరఫరా చేసే వాహనాలను ప్రభుత్వం రద్దు చేయడంతో కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు . రాష్ట్రంలో నిరుద్యోగులకు ఎలాగో ఉద్యోగాలు ఇవ్వడం లేదని ఉన్న ఉద్యోగాలు తీసేయకుండా ఉంటే చాలని ప్రభుత్వానికి సూచించారు. అనంతరం ఆదోని కూటమి నాయకులపై తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు మాజీ ఎమ్మెల్యే. ఆదోనిలో అవినీతి రాజ్యమేలుతోందని గతంలో తమపై చేసిన ఆరోపణలు నిరూపించకుండా కూటమి నాయకులు అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే పార్థసారథి 400 కోట్లతో ఆదోనిని అభివృద్ధి చేస్తానని ఎన్నికలో హామీ ఇచ్చారని తీరా గెలిచి సంవత్సరం కావస్తున్న ఎలాంటి అభివృద్ధి పనులు చేయడం లేదన్నారు. గతంలో తాము శంకుస్థాపన చేసిన పనులకు మరల తిరిగి ఎమ్మెల్యే శంకుస్థాపన చేస్తున్నారని దీనికి ఉదాహరణ చిన్న పెండేకల్ రోడ్డు నాలుగు కోట్లతో తాము ఎప్పుడూ శంకుస్థాపన చేశామని కొత్తగా ఎమ్మెల్యే ,కూటమి నాయకులు శంకుస్థాపన చేయడం ఆశ్చర్యాన్ని





కలిగించిందన్నారు. కబ్జాల గురించి గతంలో తమపై విమర్శించిన నాయకులు వాటిని నిరూపించకపోగా కొత్తతరం కబ్జాలను నియోజకవర్గ ప్రజలకు పరిచయం చేశారని పేర్కొన్నారు. బతికున్న వాళ్లను చనిపోయినట్టు నకిలీ మరణ ధ్రోపత్రాల సృష్టించి కబ్జా చేసిన ఘనత కూటమి నాయకులకు దక్కుతుందన్నారు. ప్రభుత్వం వారిదైన నేటికీ నా జపమే చేస్తున్నారని ఇందుకు ఉదాహరణ గుడిసె కృష్ణమ్మని గ్రామాల్లో స్వచ్ఛభారత్ అంటూ నిత్యం తనను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని పద్ధతి మానుకోవాలి అన్నారు. గుడిసె కృష్ణమ్మ తాను ఎమ్మెల్యే అయితే గ్రామాల శుభ్రంగా ఉంచేదానినని మీడియా సమావేశంలో మాట్లాడుతున్నారని నేడు ఉన్నది కూటమి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. గుడిసె కృష్ణమ్మ ఎమ్మెల్యే అయితే సంతోషించే వ్యక్తిని తానేనని అన్నారు. ఇకనైనా కూటమి నాయకులు అభివృద్ధిపై దృష్టి సాధించి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని నాయకులకు సూచించారు

---

### ముచ్చిగిరి గ్రామం లో చోరీ కేసులో

# నిందితులు అరెస్టు

**ఎస్ ఐ.నిరంజన్ రెడ్డి వెల్లడి**



**పెద్దకడబూరు,మే 21 :టుడే పల్లెసాక్షి :** మండల పరిధిలోని ముచ్చిగిరి గ్రామంలో ఇటీవల జరిగిన దొంగతనం కేసులో నిందితులు బోయ ఉరుకుంద సూగూరు హరికృష్ణ, బోయ నరసింహులును అరెస్టు చేసినట్లు ఎస్సై నిరంజన్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చోరీ కేసులో నిందితులైన ముగ్గురిని ఊరి బయట అరెస్టు చేసి వారి వద్ద. నుండి 24 గ్రాముల బంగారు ఆభరణాలు,24 తులాల వెండి ఆభరణాలు మరియు రూ. 51 వేలు నగదును రికవరీ చేసినట్లు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరచగా రిమాండ్ కు ఆదేశించినట్లు వెల్లడించారు. ప్రజలు వలసలకు వెళ్లినప్పుడు ఇంటిలో విలువైన నగలు,డబ్బులను పెట్టి వెళ్లరాదని సూచించారు.


### రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా

# పేదల కడుపులు కాల్చడమా

**కలెక్టర్ ప్రత్యేక అనుమతి తీసుకుని నిత్యవసర సరుకులను పంపిణీ చేయాలి**

**డిప్యూటీ తాహసిల్దార్ కు వినతి:సీపీఐ**

**ఎమ్మిగనూరు మే 21 పల్లె సాక్షి :** రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎమ్మినూరు పట్టణంలో పలు వార్డులలో రేషన్ కార్డుల దారులకు నిత్యవసర సరుకులు పంపిణీ



చేయకుండా కడుపులు కార్చడం దుర్మార్గమని, తక్షణమే జిల్లా కలెక్టర్ ప్రత్యేక అనుమతి తీసుకుని పంపిణీ చేయలేని రేషన్ కార్డుదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని కోరుతూ బుధవారం రోజున సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో డిప్యూటీ తాహశీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ కార్యదర్శి జి. రంగన్న,సిపిఐ మంత్రాలయం నాయకులు భాస్కర్ యాదవ్, తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎమ్మిగనూరు పట్టణంలోని పలు వార్డులలోని కార్డు దారులకు మే నెలకు సంబంధించిన రేషన్ అందకా నానా ఇబ్బందులకు గురయ్యారనీ 17వ తేదీ సాయంత్రం లోపు కార్డు దారులకు రేషన్ ను పంపిణీని పూర్తి చేయక పోవడం వల్ల మే నెలకు సంబంధించిన రేషన్ కోటాను కార్డుదారులు నష్టపోయారననీ వారు తెలిపారు. రెవిన్యూ అధికారులు ఈ నెల 3, 5వ తేదీలలో పట్టణంలోని పలు రేషన్ దుకాణాలపై దాడులు నిర్వహించిన సందర్భంలో దాదాపు 5 కు పైగా రేషన్ దుకాణాల్లో అవకాశాలు జరగడంతో ఆ షాపులను విజిలెన్స్ అధికారులు సీజ్ చేయడం జరిగిందని,దీంతో రెవెన్యూ అధికారులు మే నెలకు సంబంధించి ఆ దుకాణాలకు రేషన్ సరుకులు పంపిణీకి అనుమతిని రద్దు చేశారాని, రద్దు చేసిన దుకాణాలకు సంబంధించిన ఆ వార్డు కార్డుదారులకు ఇన్చార్జిల ద్వారా, ఇతరుల ద్వారా వెంటనే రేషన్ పంపిణీ చేయాల్సిన బాధ్యత రెవిన్యూ అధికారులపై ఉంది.కానీ అధికారులు నిర్లక్ష్యంగా ఉండటం వల్ల ఈనెల 15వ తేదీ గురువారం పూర్తి అవుతున్నా కూడా రేషన్ ఎవరు పంపిణీ చేయలేదనీ. రేషన్ దుకాణాదారుడు 17వ తేదీ సాయంత్రంలోగా కార్డుదారులకు పూర్తిస్థాయిలో రేషన్ పంపిణీ చేయాలనే నిబంధన ఉన్న ఆ సమయంలోగా రేషన్ పంపిణీ చేయలేకపోవడంతో మిషన్ ను ప్రభుత్వం లాక్ చేయడం జరిగింది. కార్డు దారులకు రేషన్ అందక నష్టపోవడం జరిగిందని ఉందనీ కార్డుదారులు తెలిపారు. 1వ తేదీ నుంచి తమకు రేషన్ పంపిణీ చేయాల్సి ఉన్నా ఎందుకు రెవిన్యూ అధికారులు పట్టించుకోవటం లేదని కార్డుదారులు గగ్గోలు పెట్టారని. రెవెన్యూ అధికారులు మాత్రం తీరికగా 10 రోజుల తర్వాత నిర్ణయం తీసుకుని మిగిలిన 2 రోజులలో రేషన్ పంపిణీ చేయాలని ఇన్చార్జిలకు ఆదేశాలు ఇవ్వడం అధికారుల బాధ్యతా రాహిత్యానికి నిదర్శనం వారు తెలిపారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల కార్డుదారులు మే నెలకు సంబంధించిన నిత్యవసరల సరుకుల కోటాను నష్ట పోకుండా చూడాలని తక్షణమే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ప్రత్యేక అనుమతి తీసుకుని నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దాదావలి, ఏసీ జబ్బర్, మల్లికార్జున గౌడ్, ఇస్మాయిల్, నరసింహులు, సుంకన్న, నాగరాజు,నరసింహులు, గోపాల్, నరసప్ప,ఎల్లప్ప, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంకొండలో భారీ వర్షం

**జలమయమైన రోడ్లు**

**బెల్లంకొండ మే 21,పల్లె సాక్షి,** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బుధవారం ఉదయం 10 నుంచి గంటన్నర వరకు ఓ మోస్తారు నుండి భారీ వర్షం కురిసింది.నిన్నటి వరకు ఎండ తీవ్రతతో అల్లాడిన ప్రజానీకానికి ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో కొంత ఉపశమనం పొందారు.భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయ మయ్యాయి. మురికి కాలువల్లో వర్షపు నీరు పొంగిపొర్లింది.రోడ్లపై మోకాలి లోతులో వర్షపు నీవు పోతుండటంతో పాదాచార్యులు ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడాల్సి వచ్చింది.మండల కేంద్రంలో ప్రధాన రహదారి ఎస్బిఐ రోడ్డు సుగాలి కాలనీతో పాటు పలు ప్రాంతాలలో వర్షపు నీరు రోడ్లపై పొంగిపొర్లింది.




---

### భారత రత్న ,రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం

# పోరాడి, శ్రమిస్తాం

**భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి**

**ఎమ్మిగనూరు మే 21 పల్లె సాక్షి :** భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 1940 ఆగస్టు 20 న జన్మించిన రాజీవ్ గాంధీ , రాజీవ్ గాంధీ 1991 మే 21 న తమిళనాడు రాష్ట్రంలో పోరుబందర్ లో హత్యకు గురయ్యాడని ,34 వ వర్ధంతిని , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఖాసిం వలి గారి ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో మంగళవారం చిత్రపటనికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వీరుమాట్లాడుతూ భారత రత్న ‘ రాజీవ్ గాంధీ హయాంలో కంప్యూటర్ టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చి , టెక్నీషియన్లను గనతను ప్రవేశపెట్టి ,ఎస్టీడీ ఇంటర్నెట్ సేవలను వినియోగంలోకి తెచ్చారన్నారు .గ్రామ పంచాయతీలకు కేంద్రం నుంచి నేరుగా నిధులు అభివృద్ధికి ఇచ్చే అవకాశం కల్పించడం జరిగిందన్నారు ,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన ఘనత ఇయనదన్నారు .దేశ ఆర్థికాభివృద్ధిని ముందుకు నడిపించిన ఘనత ,దేశ సంస్కరణల దిశగా ఈయన నడిపించారని తెలిపారు .రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి హయాంలోనే భారతదేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు . వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో NSUI జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగలదిన్నె షబ్బీర్,అసిఫ్ , నరసప్ప,రఫిక్, శంకరన్న, వీరేంద్ర, ఉరుకుందు, హర్ష, నియామత్, రాజు పాల్గొన్నారు.



---

### రేషన్ వాహనాల రద్దుపై

# డీలర్ల హర్షం

**సీఎం చంద్రబాబు, డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే బీవీ చిత్రపటాలకు పాలాభిషేకం**

**ఎమ్మిగనూరు :- మే 21 పల్లె సాక్షి** రేషన్ ( యండియు ) వాహనాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడం పట్ల ఎమ్మిగనూరు రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మినూరు పట్టణంలోని డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, స్థానిక ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు మహబూబ్ బాషా మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రేషన్ డీలర్ల వ్యవస్థను నాశనం చేసి కేవలం స్టాక్ పాయింట్గా పెట్టిందని, డోర్ డెలివరీ పేరుతో అనాలోచితంగా తెచ్చిన రేషన్ వాహనాల వల్ల ఆర్థిక భారంతో పాటు అనేక సమస్యలు తెచ్చి పెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ రేషన్ వాహనాలను రద్దు చేయడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. డీలర్ల వ్యవసపై సీఎం చంద్రబాబు నమ్మకం ఉంచారని ధన్యవాదాలు తెలిపారు. జూన్ 1వ తేదీ నుండి రేషన్ దుకాణాల వద్దే బియ్యం పంపిణీ ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డికి కూడా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



---

# ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని ఓడించడం ఎవరి తరం కాదు

**వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి ఈరన్న...వైసీపీ నాయకులు దీటుగా విమర్శలు...**

**పెద్దకడబూరు,మే 21 :టుడే పల్లెసాక్షి :** మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని 2029లో కాదు కదా 2039లోను ఎమ్మెల్యేగా ఓడించడం ఎవరి తరం కాదని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి ఈరన్న టీడీపీ యువనేత మాధవరం రామకృష్ణారెడ్డికి ఘాటుగా జవాబిచ్చారు. బుధవారం ఎమ్మిగనూరులో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి స్వగృహం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి ఈరన్న,వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు, పెద్దకడబూరు గ్రామ సర్పంచ్ రామాంజనేయులు,మాజీ ఎంపీపీ రఘురామ్ మాట్లాడుతూ వైసీపీ,ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిపై బురద చల్లడం టీడీపీ నేతలు మానుకోవాలని హితవు పలికారు. మంత్రాలయంలో జరిగిన మినీ మహానాడులో టీడీపీ నేతలు వైసీపీపైన,ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిపైన అసత్య ఆరోపణలు చేయడం తప్పా మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధి గురించి మాట్లాడక పోవడం బాధాకరమన్నారు. 2029లో ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని ఓడిస్తామని టీడీపీ యువనేత రామకృష్ణారెడ్డి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజల అండదండలు ఉన్నంత వరకు బాలనాగిరెడ్డిని ఓడించడం ఎవరి తరం కాదని హెచ్చరించారు.టీడీపీ నేతలు ముందుగా ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందించడంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. మంత్రాలయం నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేదని టీడీపీ నేతలు మాట్లాడడం చూస్తే విద్యా వ్యవస్థపై వారికి ఉండే చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతుందని తెలిపారు. హనుమాపురం గ్రామ శివారుల్లోని శ్రీ మహాయోగి లక్ష్మమ్మ అవ్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంత్రాలయం



నియోజకవర్గంలోని కాదా అని టీడీపీ నేతలను ప్రశ్నించారు. బాలనాగిరెడ్డికి పేదల విద్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ఉండబట్టే హెచ్ మురవణి, గవిగట్టు గ్రామాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు భవన నిర్మాణం కోసం ప్రత్యేక చొరవతో స్థల సమస్యను పరిష్కరించారని గుర్తు చేశారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి హయాంలోనే బీసీలకు పెద్దపీట వేశారని పేర్కొన్నారు.మంత్రాలయం నియోజకవర్గంలో ఇన్ చార్జ్ ముసుగులో టీడీపీ నేతలు దోచేస్తున్నారని ఆరోపించారు. పెద్దకడబూరు మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను సైతం సక్రమంగా వినియోగించుకోకుండా టీడీపీ నేతలు అడ్డుపడుతున్నారని విమర్శించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి ఏడాది కావస్తున్నా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా వైసీపీపై బురద చల్లడానికే పరిమితమయ్యారని ఆరోపించారు.కూటమి ప్రభుత్వ పని తీరు,టీడీపీ నేతల ఆగడాలను ప్రజలు గమనిస్తున్నారని,బుద్ధి చెప్పేందుకు అవకాశం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు.ఇప్పటికైనా అసత్య ఆరోపణలు,బురద చల్లడాలు మానుకొని పేదలకు సూపర్ సిక్స్ పథకాలను అందించడంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో జాలవాడి ఎంపీటీసీ కురువ వెంకటేష్, వైసీపీ నాయకులు జాలవాడి బసన్న,చిన్నకడబూరు లక్ష్మన్న,కంబళదిన్నె గ్రామ నాయకులు నరసప్ప,అళ్లయ్య తదితరులు పాల్గొన్నారు.

EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com